Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
BHASKARA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 165 విశాఖపట్నం, 11 ఏప్రిల్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మా ప్రచార తీరు చూడండి : 25 దేశాలకు మోదీ ఆహ్వానం

ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ప్రచార తీరును చూసేందుకు విదేశాలకు చెందిన రాజకీయ పార్టీలు త్వరలో భారత్‌కు రానున్నాయి. 25 దేశాలకు చెందిన ఆయా పార్టీలను కేంద్రంలోని భాజపా ఆహ్వానించింది. ఈ ఆహ్వానం మేరకు పార్టీల ప్రతినిధులు త్వరలో భారత్‌ను సందర్శించనున్నారు. ఈ ఎన్నికల్లో భాజపా హ్యాట్రిక్ కొట్టాలని ఆ పార్టీలు ఆకాంక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల స్థాయి, అధికార పార్టీ వ్యూహాలు వంటి అంశాలను అంచనా వేసుకోనున్నాయి. 25 దేశాల రాజకీయ పార్టీలను ఆహ్వానించగా, వీటిలో ఇప్పటివరకు 13 ఆహ్వానాన్ని అంగీకరించాయి. జర్మనీ, బ్రిటన్, నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లోని పార్టీ ప్రతినిధులు రానున్నారు.

ఇదే ఏడాది అమెరికాలోనూ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి పార్టీలను ఆహ్వానించలేదని సమాచారం. బ్రిటన్‌లోని కన్జర్వేటివ్ పార్టీ, లేబర్ పార్టీలతో పాటు జర్మనీకి చెందిన క్రిస్టియన్ డెమొక్రాట్లు, సోషల్ డెమొక్రాట్‌లను భాజపా ఆహ్వానించింది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా చేసే ప్రచారాల్లో ప్రతినిధులు పాల్గొనున్నట్లు

(మిగతా 2లో)

ఇలానే ఉండేదా రాజన్న పాలన ?- జగన్‌పై విరుచుకుపడ్డ షర్మిల

అమరావతి: అల్లూరు జిల్లాలోని రహదారి సౌకర్యం సరిగా లేక మరణించిన కుమారుడిని తండ్రి భుజాలపై వేసుకుని కొండలను దాటి 8 కిలోమీటర్లను నడిచి స్వస్థలానికి వెళ్లిన ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన వార్తను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ.. అధికార పార్టీపై షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మీ ఇంటికి, మీ గ్రామానికి మేలు చేస్తేనే ఓటు వెయ్యండి అని అడిగేవాళ్లకు ఈ వార్త చూసైనా కనువిప్పు కలగాలి. అరోగ్యశ్రీని ఆట్టుకెక్కించడంతో ఆసుపత్రిలో సరైన వైద్యం ఎలాగూ అందటంలేదు. కనీసం చనిపోయిన మృతదేహాన్ని కూడా ఇంటికి చేర్చుకోలేని దుస్థితిలో ప్రజలు ఉన్నారంటే అధికార పార్టీ సిగ్గుపడాలి. మేము అదిచేసాం ఇది చేశాం అని డబ్బాలు కొట్టుకోవటం కాదు. పేదోడి కనీస అవసరాలు తీర్చలేని మీ ప్రభుత్వం ఎందుకు? మళ్లీ మీరు రాజన్న వారసులం అని చెప్పుకుంటారు? ఇలానే ఉంటుందా రాజన్న పాలనా? అందుకే చెబుతున్నాం ఓటు అనే ఆయుధంతో వీళ్లకు బుద్ధి చెప్పండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

మరో రెండు రోజుల్లో ఇంటర్ ఫలితాలు

అమరావతి, ఏప్రిల్ 10: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 12వ తేదీన విడుదల చేసేందుకు రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మూల్యాంకన ప్రక్రియ పూర్తిగా ఫలితాలకు సంబంధించిన అంతర్గత ప్రాసెస్ ఏప్రిల్ 10వ తేదీ మధ్యాహ్నంతో పూర్తి చేసేలా అధికారులు కార్యచరణ రూపొందించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే ఫలితాల ప్రకటన ఒకటి లేదా రెండు రోజులు ఆలస్యంగా విడుదలయ్యే అవకాశం ఉంది.

కాగా ఈ ఏడాది రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 10,52,673 మంది విద్యార్థులు

(మిగతా 2లో)

దూరవిద్యా కేంద్రం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (దూరవిద్యా కేంద్రం) నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను బుధవారం నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అందించే బోధన, అభ్యసన విధానాలు, పరీక్షలు నిర్వహణ, అకాడమిక్

(మిగతా 2లో)

పల్నాడు జిల్లాలో సీఎం జగన్ విస్తృత ప్రచారం

సీఎం జగన్ మేమంతా సిద్ధం 12వ రోజు యాత్ర పల్నాడుజిల్లా గంటూవారిపాలెం నుంచి ప్రారంభమైంది. సీఎంను కలిసేందుకు పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. బస్సు యాత్ర ప్రారంభానికి ముందు అక్కడికివచ్చిన వారితో మాట్లాడారు. కొందరి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌తో కరచాలనం కోసం అభిమానులు ఎగబడ్డారు. అందరికీ భరోసా ఇస్తూ జగన్ ముందుకు సాగారు.

పుట్టవారిపాలెం, సంత మాగులూరు క్రాస్, అన్నవర పాడు దాటి రొంపిచర్లకు చేరుకుంది. దారిపొడవునా జగన్‌కు అపూర్వ స్వాగతం లభించింది. స్థానికులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. రొంపిచర్ల

(మిగతా 2లో)

దౌర్జన్యకారులకు గడ్డుకాలం క్రోధినామ సంవత్సరం

భీమిలి శివానందమూర్తి ఆశ్రమంలో పండిట్ శ్యామ్ గురూజీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆకారణంగా క్రోధాన్ని పెంపొందించుకొని పరస్పరం గొడవలకు, దాడులకు దిగడమే క్రోధినామ సంవత్సరం యొక్క ప్రత్యేకత అని ప్రఖ్యాత వేదాంగ జ్యోతిష్య పండితులు కందాళ వేంకట సత్యశ్యామ్ తెలిపారు. ఉగాది రోజు ఉదయం సుమారు 2 గంటల సేపు భీమిలి ఆనందవనంలోని శివానందమూర్తి ఆశ్రమంలో గల ధ్యానమందిరంలో ఆయన పంచాంగ పఠనం చేశారు. బ్రహ్మదేవుడు దక్ష ప్రజాపతిని పిలిచి మానవ సృష్టి చేయమన్న సందర్భంలో దక్ష ప్రజాపతి కొలువులో వివిధ రకాల దేవతల మధ్య ఆకారణంగా క్రోధం చెలరేగి వాతావరణం సర్వనాశనం అయిందని, అలాంటి సంఘటనలు భూమి మీద కూడా జరుగుతాయని, గడచిన మూడేళ్లలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంగాని, ఇజ్రాయిల్, గాజా నడుమ జరుగుతున్న భీకరపోరు గాని ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. ఇదే సమయంలో దౌర్జన్యాలు చేసేవారు, దౌర్జన్యాలను ప్రోత్సహించేవారు, వాటిని సమర్థించేవారు కూడా తీవ్రమైన చేదు అనుభవాలు చవిచూడక తప్పదని, ఎందరో అమాయకులు దౌర్జన్యకారులకు తిరగబడి ఎవరికీ శాంతిలేకుండా చేస్తారని ఆయన తెలిపారు.

కుజుగ్రహం, శనిగ్రహాల యొక్క కలయిక ఫలితంగా క్రోధి నామసంవత్సరం అవిర్భవించిందని, కుజుడు రజోగుణానికి అనగా తీవ్రమైన కోపతాపాలకు, శని తమోగుణానికి అనగా విపరీతమైన అలసత్వం మరియు బద్ధకాలకు చిహ్నంగా చెప్పుకోవడతారని, అగ్నికి వాయువు తోడైనట్లు వీరి కలయిక ప్రశాంతమైన వాతావరణాన్ని భంగపరుస్తుందని ఆయన తెలిపారు. వ్యవసాయం దేశంలో బాగా అభివృద్ధి చెందుతుందని పంటలు సమృద్ధిగా పండుతాయని ఆయన తెలిపారు. అలాగే భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధాలను కనిపెట్టి తయారు చేస్తుందని, ఫలితంగా మన శక్తిసామర్థ్యాలకు దుష్టదేశాలు తలవంచక తప్పదని పండిట్ శ్యామ్ గురూజీ తెలిపారు.

ప్రతిరోజు ఇంటిలో నూనె దీపం వెలిగించడం ద్వారా సూర్యుని అనుగ్రహం లభిస్తుందని, అటువంటి వారిలో సత్వగుణం అనగా మంచితనం, సహనం పెరుగుతాయని శ్యామ్ గురూజీ తెలిపారు. ప్రజలు దేశభక్తి కలవారై వ్యక్తిగత ప్రగతితోబాటు దేశ ప్రగతికి కూడా కృషి చేస్తారని, సత్వగుణం కారణంగా దేశానికి మంచిపేరు కూడా వస్తుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి పరిస్థితులలోను ఆగ్రహోదేశాలకు, పొరపాట్లకు, కోపతాపాలకు ముఖ్యంగా క్రోధాగ్నికి గురికారాదని, ఇలాంటి లక్షణాలకు గురి అయినవారు మహాభారతంలో దుర్యోధనుడి మాదిరిగా పతనం కాక తప్పదని ఆయన తెలిపారు.

సద్గురు శివానందమూర్తి నడయాడే దైవంలా సంపూర్ణ ఆధ్యాత్మిక శక్తితో సమాజానికి ఎంతో మేలు చేశారని, ఎన్ని క్లిష్ట సమస్యలను తన ఆధ్యాత్మిక శక్తితో పరిష్కరించారని ఆయన సృష్టించిన ఆనందవనం ప్రపంచ ఖ్యాతిగాంచిందని, ఆశ్రమ నిర్వాహకులు వారి తదనంతరం మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని శ్యామ్ గురూజీ వారిని అభినందించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహక మండలి సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు.

శ్రీ శంకరమఠంలో

ఉగాదిరోజు సాయంత్రం నగరంలోని శంకరమఠం సభ్యుల ఆహ్వానం మేరకు పండిట్ శ్యామ్ గురూజీ శంకరమఠంలో పంచాంగ పఠనం గావించారు. వివిధ కోణాలలో సమాజంలో నెలకొనే పరిస్థితులను ఆయన చర్చించారు. గ్రహగతుల ఆధారంగా చోటుచేసుకోబోయే పరిణామాలను వారు స్పష్టంగా వివరించారు. ధర్మబద్ధంగా వ్యవహరించేవారికి ఈ సంవత్సరం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, తొందరపాటుతో హింసకు పాల్పడేవారికి కోలుకోలేని పతనం సంభవిస్తుందని, క్రోధి నామ సంవత్సరం 60 ఏళ్లకు ఒకసారి వచ్చినప్పుడల్లా అనేక చేదు

అనుభవాలను ప్రజలు చవిచూశారని వారు తెలిపారు. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు ప్రతీ ఒక్కరికీ వారివారి నక్షత్రం, గ్రహబలం కారణంగా లభిస్తాయని, సంయమనంతో ఎవరైతే పరిస్థితులను చక్కదిద్దుకుంటారో వారు ఖచ్చితంగా సమస్యలను జయిస్తారని ఆయన తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, పృద్ధుల పట్ల సమాజంలో ప్రతీఒక్కరూ ప్రేమాభిమానాలతోను, బాధ్యతతోను వ్యవహరించాలని, దివ్యాంగులకు భగవంతుడు ఈ సంవత్సరం విశేషమైన ఆనందం కల్గిస్తాడని, వారికి అనేక ప్రయోజనాలు సిద్ధిస్తాయని గురూజీ చెప్పారు. అనంతరం శంకరమఠం కార్యదర్శి అచ్యుతరామయ్య, కోశాధికారి కె.వి.నర్సింహ మూర్తిలు గురూజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత న్యాయవాది కేశాప్రగడ వెంకట రామమూర్తి, శంకరమఠం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవిరాజు, కళాభారతి ఆడిటోరియం ప్రధాన నిర్వాహకులు గుమ్ముంబూరి రాంబాబు తదితర పెద్దలు హాజరయ్యారు.

40 అడుగుల గనిలో పడిన బస్సు-15 మంది మృతి

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 15 మంది మృతిచెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయివేట్ బస్సు గని సమీపంలోని ఓ గోతిలో పడిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో అక్కడిక్కడే 11 మంది మృతి చెందగా, 12 మందికిపైగా గాయపడినట్లు సమాచారం.

దుర్గ్ జిల్లాలోని ఓ ప్రైవేటు సంస్థ ఉద్యోగులను తీసుకెళుతున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఓ డిస్టిలరీ కంపెనీలో పనిచేస్తున్న 30 మంది ఉద్యోగులను ఇళ్లకు తీసుకొస్తున్న బస్సు అదుపుతప్పి 40 అడుగుల లోతున్న గొయ్యిలో పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం కుమ్హారీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భ్రాట్రీ గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. బస్సు గనిలో పడిపోవడం గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి పరుగులు పెట్టారు. పలువురు పోలీసులకు సమాచారం చేరవేసారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిగా అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 40 అడుగుల కింద పడిపోయిన బస్సులోంచి మృతదేహాలను, క్షతగ్రాతులను బయటకు తీశారు.

ప్రమాదంపై మృతుల బంధువులకు సమాచారం..

ప్రమాద స్థలానికి అనేక అంబులెన్సులు, స్థానికులు చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ఘటనలో 15 మంది మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ప్రమాదంలో మరణించిన వ్యక్తులను పోలీసులు గుర్తిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రమాదంపై మృతుల బంధువులకు పోలీసులు సమాచారం అందిస్తున్నామని అధికారులు తెలిపారు.

ప్రమాదంపై స్పందించిన ప్రధాని, రాష్ట్రపతి

బస్సు పడిపోయిన గొయ్యి ప్రధాన రహదారి పక్కనే ఉంది. దీని లోతు 40 అడుగుల కంటే ఎక్కువగా ఉంటుందని అధికారులు అంటున్నారు. ఈ ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి స్పందించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ సోషల్‌మీడియా వేదికగా పోస్టుచేశారు.



(మొదటి పేజీ తరువాయిలు)

మా ప్రచార తీరు చూడండి : 25 దేశాలకు మోదీ ఆహ్వానం

తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 19 మొదలు జూన్ 1 వరకు మొత్తం 44 రోజుల పాటు ఏడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనుంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు, 370 స్థానాలను గెలుచుకునే దిశగా కాషాయ పార్టీ గట్టి కసరత్తు చేస్తోంది.

మరో రెండు రోజుల్లో ఇంటర్ ఫలితాలు

పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఏరిలో మొదటి ఏడాది విద్యార్థులు 5,17,617 మంది ఉండగా, రెండో ఏడాది చెందిన విద్యార్థులు 5,35,056 మంది వరకు ఉన్నారు. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఏరిలో పరీక్షలకు 52,900 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు.

జేఈఈ మెయిన్ 2024 తుది విడత పేపర-1 పరీక్షలు పూర్తి, రిజల్ట్స్ ఎప్పుడంటే!

జేఈఈ మెయిన్ తుది విడత పేపర్ 1 పరీక్షలు ఏప్రిల్ 9వ తేదీతో ముగిశాయి. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 95 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ 'కీ' నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మరో నాలుగు రోజుల్లో విడుదల చేయనుంది. తొలి, మలి విడత పరీక్షల్లో వచ్చిన మార్కుల్లో ఉత్తమ స్కోర్‌ను అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఆ విధంగా ఫైనల్‌గా తేల్చిన మార్కుల ఆధారంగా ఏప్రిల్ 20వ తేదీన ర్యాంకులను ప్రకటిస్తుంది. కాగా ఈసారి క్వశ్చన్ పేపర్ కొంత సులువుగా వచ్చినట్లు జేఈఈ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇక జేఈఈ మెయిన్ పేపర్ 2 పరీక్ష ఏప్రిల్ 12వ తేదీన జరగనుంది.

దూరవిద్యా కేంద్రం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

క్యాలెండర్ తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు.

రెగ్యులర్ బోధనకు సమానంగా దూరవిద్యలో బోధనా విధానం ఉంటుందని కేంద్రం సంచాలకులు ఆచార్య కే. విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఓ ఎస్ డి ఆచార్య వి. కృష్ణ మోహన్, దూరవిద్య కేంద్రం సహాయ సందాలకులు ఆచార్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో సీఎం జగన్ విస్తృత ప్రచారం

హైవేపై జగన్ యాత్రకు విశేష స్పందన వచ్చింది. అంతకుముందు సంతమగులూరు క్రాస్‌రోడ్ సర్కిల్‌లో సీఎం జగన్ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

అన్నవరప్పాడులో భారీ గజమాలతో స్వాగతం పలికారు స్థానికులు. గుమ్మడికాయలతో దిష్టితీశారు మహిళలు. ఎస్పెల్లా, నెకరికల్లు మీదుగా దేవరంపాడు క్రాస్ వరకూ బస్సు యాత్ర సాగింది.

సీఎం జగనన్న కలిసేందుకు చెప్పులు లేకుండా కాన్వాయ్ వెంట పరుగులు తీసింది వెంకాయమ్మ అనే మహిళ. ఆమెను చూసి కాన్వాయ్ ఆపారు సీఎం. ఆమెను పిలిచి మాట్లాడారు. రామిరెడ్డిపాలేనికి చెందిన వెంకాయమ్మ, ముఖ్యమంత్రిని కలిసేందుకు ఎండను కూడా లెక్క చేయకుండా కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. అయ్యప్పనగర్ బహిరంగ సభలో జగన్ పాల్గొన్నారు. సభ తర్వాత కొండమోడు జంక్షన్, అనుసాలెం, రాజుపాలెం, రెడ్డిగూడెం మీదుగా ధూళిపాళ్లకు చేరుకున్నారు.

ఇంటి బాధ్యతలు ఇరువురివీ - ఏరియల్ షేర్ ద లోడ్

ముంబయి, (విశాఖ సమాచారమ్): గత 9 సంవత్సరాలుగా, ఏరియల్ ఇండియా గృహాలలో ఇంటి పనుల అసమాన విభజన గురించి నిరంతరం సంభాషణ లను రేకెత్తించింది మరియు #ShareTheLoad కోసం మరింత మంది పురుషులని కోరింది. సమాజం అభివృద్ధి చెందుతున్నప్పుడు, పురుషులు తమ భాగస్వాములకు సమానంగా మద్దతు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను ఎక్కువగా గుర్తించారు. మేము 2015లో ఈ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటి నుండి, ఇంటి పనులు, లాండ్రీ వంటివి కేవలం స్త్రీల ఉద్యోగమని నమ్మే పురుషుల శాతం 79% నుండి 25%కి బాగా తగ్గింది. అయినప్పటికీ, మరింత పురోగతి యొక్క అవసరాన్ని గుర్తిస్తూ, ఏరియల్ పురుషులను ఇంటి పనుల యొక్క భౌతిక అంశాన్ని అంగీకరించడమే కాకుండా మానసిక భారాన్ని పంచుకోవడానికి ఇంట్లో జట్టుగా వ్యవహరించేలా ప్రోత్సహించడానికి సంభాషణను ముందుకు నడిపిస్తున్నాడు. ఈ సామూహిక ప్రయత్నం పురుషులు తమ భాగస్వాముల నమ్మకాన్ని పెంచుకోవడం ద్వారా గణనీయంగా దోహదపడుతుంది, ఆమె నమ్మకంగా ప్రపంచంలోకి అడుగు పెట్టగలదని నిర్ధారిస్తుంది. ఈ సంవత్సరం, ఏరియల్ సంబంధిత ప్రశ్నను సంధించాడు - మీ హెమ్ టీమ్ ఎంత బలంగా ఉంది? #Share The Load కోసం పురుషులను ప్రోత్సహించడం ద్వారా, ఏరియల్ భార్యాభర్తల మధ్య ఇంటి పనులకు సమాన యాజమాన్యం మరియు జవాబుదారీతనం యొక్క సంస్కృతిని పెంపొందించడం, గృహ నిర్వహణలో శారీరక మరియు మానసిక అంశాలను సజావుగా ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

గృహ బాధ్యతల యొక్క మానసిక భారం చాలా మంది మహిళలకు తరచుగా గుర్తించబడదు, పురుషులు ఎక్కువగా పనులు చేపట్టడం మరియు గృహ సహాయం కోరుతున్న గృహాలు ఉన్నప్పటికీ. ఏరియల్ చేత నియమించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రతి నలుగురిలో ముగ్గురు స్త్రీలు (75%) మానసికంగా ఈ బాధ్యతల నుండి వైదొలగడం కష్టమని, వారి ఆరోగ్యం, సంబంధాలు మరియు కెరీర్ పురోగతిపై ప్రభావం చూపుతుంది.

అధికార వైసిపికి రాజీనామా చేసిన భీమిలి ఎంపీపీ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన భీమిలి మండల పరిషత్ అధ్యక్షులు దంతులూరి వెంకటశివ సూర్యనారాయణ రాజు, (వాసురాజు) అతని అనుచరులు రాజీనామా చేసారు. రాజీనామా చేసిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సురపతి దుర్గాలమ్మ, దాకమర్రి ఎంపీటీసీ చెల్లూరి నాగేశ, అమానం సర్పంచ్ దంతులూరి ఉమాదేవి, వైసిపి మండల సోషల్ మీడియా కో కన్వీనర్ సురపతి అప్పలరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమానంలో గల తన నివాసంలో మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీని నమ్ముకొని ఉన్న తమను తమ పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్ఎ అవంతి శ్రీనివాసరావు అనేక అవమానాలకు గురిచేస్తుండడం, హేళనగా మాట్లాడడం, ఒక ప్రయివేట్ పరిశ్రమ విషయంలో తమ తల్లి గారు అయిన అమానం సర్పంచను దూషించడం చేస్తున్నా తాము భరిస్తూ వచ్చామని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పైగా వేరేవారిని పిలిపించి తమపై దుష్ప్రచారం చేయించారాని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అవి ఇంకా ఎక్కువయ్యాయని, అందుకే అవన్నీ భరించలేక ఆత్మభిమానం చంపుకోలేక పార్టీకి తన అనుచరులతో సహా రాజినామా చేసానని ఆయన స్పష్టం చేసారు.

టీడీపీ, బిజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎన్ డీ ఏ ఉమ్మడి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు నేతలు సమన్వయం తో ముందుకు సాగాలని జనసేన పార్లమెంట్ ఇంచార్జి వంపురు గంగులయ్య అన్నారు. బుధవారం పాడేరు కె వి ఆర్ ఇన్ నద్ద టీడీపీ ఉమ్మడి కార్యాలయంలో టీడీపీ పాడేరు అసెంబ్లీ, అరకు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులు విజయానికి సమన్వయంతో మూడు పార్టీలు క్రియాశీలక కార్యకర్తలు నాయకులు పాల్గొన్న సమావేశంలో అరకు పార్లమెంటు ఇంచార్జి జనసేన పార్టీ నాయకులు వంపురు గంగులయ్య అధ్యక్షత జరిగింది. సమావేశంలో అధ్యక్ష ఉపన్యాసంలో జనసేన నేత గంగులయ్య మాట్లాడుతూ జనసేన బలం ఏంటో రాబోయే ఎన్నికల్లో జన సైనికులు ఉమ్మడి అభ్యర్థులు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు జనసైనికులు ఈ వైసీపీ పై యుద్ధం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని వైసీపీ ని ఓడించడానికి గిరిజన ప్రజలు సిద్ధంగా ఉన్నారని మూడు పార్టీల నాయకులు తో జనసేన ముందుండి వైసీపీ పై యుద్ధం చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ పొత్తుకు ముందుండి సఖ్యత బీజేపీ తో సంధి చేసారని మూడు పార్టీలు సమన్వయం తో ఎన్ డి ఏ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి మణికుమారి, మాట్లాడుతూ పాడేరులో మరోసారి టీడీపీ జెండా ఎగురవేసే అవకాశం వచ్చింది దీన్ని అందరూ సమన్వయంతో గెలిపిద్దాం అని తెలిపారు,మూడు పార్టీలు నాయకులు కలసి పాడేరు అసెంబ్లీ, అరకు ఎంపీ అభ్యర్థులకు సైకిల్, కమలం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు, బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, వైసీపీ పాలనలో మద్యం మాఫియా ఇసుక మాఫియా తో దోచుకున్నారు. రాష్ట్ర ఆస్తుల కూడా తాకట్టు పెట్టారని విమర్శించారు రాబోయే ఎన్నికల్లో బీజేపీ అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ను పాడేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కిల్లు వెంకట రమేశ్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. బిజెపి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి గుర్తు కమలం పువ్వు కి ఓటు వేయాలని కోరారు. టీడీపీ అధికార ప్రతినిధి కోట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ మహా కూటమి ద్వారా రాష్ట్రంలో రావనకష్టం చేస్తున్న వైకాప అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపడమే బీజేపీ జనసేన టీడీపీ కూటమి లక్ష్యంగా మన కూటమి పనిచేయాలని. రాష్ట్రంలో గిరిజనులు ఉపాధి అవకాశాలు లేకుండా జీవో నంబర్ 3 రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డిని రాబోయే మే 13 తేదీన కూటమికి బటన్ నొక్కి వైకాప పాలనకు అంతం చెయ్యాలని కోరారు, టీడీపీ అధికారంలోకి రాగానే జోవో నంబర్ 3 పునరుద్ధరణ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు, శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేసి ఎన్ డి ఏ అభ్యర్థులు బిజెపి అరకు పార్లమెంట్. పాడేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని అందరినీ కోరారు,

కురుసా పార్వతమ్మ మాట్లాడుతూ బీజేపీ పాడేరు అసెంబ్లీలో బూత్, శక్తి కేంద్రాలు వేసుకుని బీజేపీ పటిష్టమైన నాయకత్వం బీజేపీకి ఉందని తెలిపారు. బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో అభివృద్ధి చేస్తు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అని తెలిపారు,

మాజి జి సి సి మాజి చైర్మన్ ముట్టడం ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థులు గెలుపు కోసం క్రమించి కృషి చేద్దాం,ప్రతీ కార్యకర్తలు ఓటు ట్రాన్సఫర్ చేసుకోవాలి బీజేపీ పార్లమెంట్కి కమలం గుర్తు, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి కి సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా ఓటు ట్రాన్సఫర్ అవ్వాలి అని రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని గిరిజన ప్రాంతాల్లో వైసీపీ పాలన లో అభివృద్ధి లేకుండా ఎస్సి ఎస్టీ పథకాలు రద్దు చేసి పాలన చేస్తున్నారు, సైకో పాలన కు అంతం చెయ్యాలి అన్నారు,రాష్ట్రంలో రాజధాని లేకుండా ,పోలవరం పూర్తి చెయ్యకుండా 5 ఏళ్ళు కాలం గడిచారు అని దుయ్యబట్టారు, ఎన్ డి ఏ లక్ష్యం 400 ఎంపీ సీట్లు. రాష్ట్రంలో టీడీపీ జనసేన బిజెపి కూటమి రావాలని అందుకు ప్రతీ కార్యకర్తలు నాయకులు కృషి చేద్దాం అని తెలిపారు, బీజేపీ పార్లమెంటరీ ఇంచార్జి పరుసరామరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులు టీడీపీ,జనసేన తో సమన్వయంతో బీజేపీకి పార్లమెంట్ ఓటు కమలం గుర్తుకు, పాడేరు అసెంబ్లికి టీడీపికి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని అన్ని మండలాల్లో మూడు పార్టీలతో సమన్వయ కమిటీలు వేసి అసెంబ్లి స్థాయి సమన్వయ కమిటీ వేయడం జరిగిందిదని తెలిపారు. బూత్ స్థాయిలో ఓటర్లని గుర్తింపు చేసి ప్రతీ బూత్‌లో మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఐదు మండలాలికి చెందిన అగ్ర నేతలు టీడీపి నుండి వంబంగి కాంతమ్మ, బొర్రా నాగ రాజు, కొట్టగుల్లి సుబ్బారావు, చల్లాంగి లక్ష్మినారాయ, జ్ఞానే స్వరావు,టీడీపీ మండల అధ్యక్షులు, బీజేపీ నేతలు రవికుమార్ పెనుమాక, సల్లా రామకృష్ణ, కురుసా పార్వతమ్మ, పాపిటి రాజు, కె సుబ్రహ్మణ్యం, బాలయ్య పడాల్, బొడ్డ చిరంజీవి, పాంగి రవి చంద్ర, అరిమేల రాజు, చంద రావు, కదుల్లా శ్రీనివాసరావు, జనసేన నేతలు అశోక్, తదితరులు భారీ స్థాయిలో మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంగారు భవిష్యత్ కోసమే కూటమి ఆవిర్భావం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర బంగారు భవిష్యత్ కోసమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ లతో కూటమి ఆవిర్భావం అయ్యిందని భీమిలి నియోజక వర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి నియోజక వర్గం లో మొదటిసారిగా భీమిలి మండలం అన్నవరం నుండి బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ రామాలయంలో ప్రత్యేక పూజలు చేయించిన ఆయన ప్రజలకు తెలుగుదేశం మేనిఫెస్టో వివరించారు. అక్కడనుండి ఆయన నాగమయ్యపాలెం, చిప్పాడ లలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం భీమిలి మండలం మజ్జావలసలో వైసిపికి ఇటీవల రాజినామా చేసిన జడ్పీటీసీ గాడు వెంకటప్పడు ఆధ్వర్యంలో సింగనబంద, లక్ష్మీపురం, నారాయణరాజుపేట మజ్జావలస, మజ్జపేట దాకమర్రి తదితర 9 పంచాయితీలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మాజి ప్రజాప్రతినిధులు, నాయకులు గంటా శ్రీనివాసరావు సమక్షం లో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి గంటా శ్రీనివాసరావు పార్టి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొన్న గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారితో ఏర్పాటు చేసిన సభ చూస్తుంటే ఎన్నికల అనంతరం విజయోత్సవ సభను తలపిస్తున్నదని అన్నారు. గాడు వెంకటప్పడు సారధ్యం పార్టీలోకి చేరిన వారితో పార్టి బలోపేతం అయ్యిందని అన్నారు. 5 ఏళ్ల కాలంలో వైసిపిలో కాంగ్రెస్ పార్టి పాలనతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేశామని గొప్పలు చెప్పుకొంటున్నారని, వాస్తవం గా 85 శాతం మేర అవి అమలు కాలేదని అన్నారు. నవరత్నాలు అని ప్రకటించిన జగన్ ఎక్కడ మధ్యపాన నిషేధం చేసారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంను గాడిలో పెట్టేందుకే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్రిమూర్తులు లాగ కూటమిని ఏర్పాటు చేసారని ఆయన అన్నారు. ఎన్నికల వేల వైసిపి నాయకులు ఓట్లు అడగడానికి వస్తే రాష్ట్రానికి ఏమి చేసారని ప్రశ్నించడని ఆయన ప్రజల కు సూచించారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ కన్వీనర్ కొండ రాజబాబు,భీమిలి మండల శాఖ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు మాజి మంత్రి ఆర్ ఎస్ డి పి అప్పలనరసింహరాజు, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, 2 వ డివిజన్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, వై అనిల్ ప్రసాద్, జనసేన నాయకులు ఈ ఎన్ ఎస్ చంద్రరావు, బీజేపీ నాయకులు రామానాయుడు, పార్టీ లోకి చేరిన వారిలో సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ, ఏఎసిఎస్ డైరెక్టర్ గాడు తాతినాయుడు, గుడ్లాల ఎల్లయ్య, మజ్జి వెంకట రమణ, కనకల వెంకట రమణ తదితరులు ఉన్నారు.

భీమిలి కాంగ్రెస్ అభ్యర్థిగా హాసిని వర్మ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లోపాటే చేసేందుకు భీమిలి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టి అభ్యర్థిగా హాసిని గ్రూప్ సంస్థల చైర్మన్ అడ్డాల వెంకట వర్మ రాజు (హాసిని వర్మ)ను పార్టి అధిష్ఠానం ప్రకటించింది. భీమిలి మండలం తాళ్ళవలసలో నివసిస్తున్న వర్మ రాజు భీమిలి నియోజక వర్గ ప్రజలకు పరిచితుడే. ఆయన ఎంబిఏ, ఎల్ఎల్ బి విద్యను అభ్యసించారు. గత కొన్నేళ్లుగా రాజకీయాలలో ఉంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గం కు ఎం ఎల్ ఏ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని, తనను ఎంపిక చేసిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు, పార్టి కి చెందిన ఇతర నాయకులకు ఆ యన కృతజ్ఞతలను తెలియ జేసారు. భీమిలి నియోజక వర్గంలో పార్టి నాయకులు, కార్య కర్తలు, అభి మానులు, నన్న హితుల సమ న్వయ సహకారం ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

పంచాంగం

గురువారం 11-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

తిథి : శు. తదియ సా. 06.22
నక్షత్రం : కృత్రిక తె. 05.13
వర్జ్యం : సా. 03.05 ల 04.33

మీలో ఎవరూ దీన్ని నమ్మరు!

ఆయన హర్యానా మాజి ముఖ్యమంత్రి మోహన్‌లాల్ ఖట్టర్, కొన్ని రోజుల క్రితం రాజీనామా చేశారు.

ఆయన తన అధికారిక బంగ్లాను ఖాళీ చేసి, తన కొద్దిపాటి వస్తువులతో ఒక చిన్న వసతికి బయలుదేరారు.

ఆయన ఆర్ఎస్ఎస్‌లో ఉన్నప్పుడు, తన ఆస్తులు & పొదుపు మొత్తాన్ని విరాళాలకు ఇచ్చారు.

ఇప్పుడు తన వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి వచ్చే పెన్షన్‌తోనే బతుకుతారు.

మాజీ ముఖ్యమంత్రులు & మంత్రులు తమ బంగ్లాల నుండి వాహనాల నుండి ఖరీదైన కుళాయిలతో సహా ఖరీదైన ఫర్నిచర్, మెమెంటోలు, బహుమతులు, గాడ్జెట్‌లు మొదలైనవాటిని తీసుకువెళ్లడం మనం చూశాము, కానీ ఈ వ్యక్తి సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు తెచ్చిన రెండు పాత వాడిపోయిన రగ్గడ్ బ్యాగులను తీసుకున్నారు.

ఈ మట్టి కుమారుడికి వందనం

ఈ దేశంలో ఇప్పటికీ ఇలాంటి నిజాయితీ గల రాజకీయ నాయకులు చాలా కొద్ది మంది మాత్రమే ఉన్నారు.

మండల తూర్పు కాపు సంఘ అధ్యక్షులుగా రాము నాయుడు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర తూర్పు కాపు సంఘం ఉత్తర్వులు మేరకు అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంఘం అధ్యక్షులు, న్యాయవాది కరణం (శ్రీహరి అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో యలమంచిలి మండలానికి సంబంధించి సామాజిక సేవ కార్యకర్తగా పేరుగాంచిన శెన్నంశెట్టి రామునాయుడుని తూర్పు కాపు సంఘం యలమంచిలి మండల అధ్యక్షునిగా నియామకం చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తూర్పు కాపుకు సంబంధించి కార్యక్రమాలు యలమంచిలి మండలంలో ఇక మీదట రామునాయుడు అధ్యక్షతన జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

20వ వార్డులో ఎంవివి ప్రచారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం 20వ వార్డు వైస్ఆర్సిపి సీనియర్ లీడర్ ఆధ్వర్యంలో మునిసిబు వారి వీధిలో ఎంవివి సత్యనారాయణ మేము సిద్ధం ఆంటూ ప్రతి గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అక్కడి స్థానికులను అభ్యర్థించారు. ఎంవివి సత్యనారాయణ. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణకి, అలాగే పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు సీనియర్ లీడర్ వార్డు ప్రెసిడెంట్ మద్ది పాలిరెడ్డి, బి. రమాదేవి, దాసరి పండరీబాయి, బుజ్జి, బోర కుమార్ రెడ్డి, సిహెచ్ శేఖర్ రెడ్డి, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 11-04-2024

గౌరీ పంచాంగం అంటే ఏమిటి?

గౌరీ పంచాంగం అనే తమిళ పదం అంటే "మంచి సమయం". సమయం, శక్తి మరియు డబ్బు పెట్టుబడి పెట్టబడినందున, మనం ఏ పని చేసినా సానుకూల ఫలితాలు కోరుకుంటున్నాము. తమిళ జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, గౌరీ పంచాంగం ఆశించిన ఫలితాలను ఇచ్చే సమయం. చోపడియా ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి చెందినందున, గౌరీ పంచాంగం దేశంలోని దక్షిణ ప్రాంతాలలో బాగా ప్రాచుర్యం పొందింది. గౌరీ పంచాంగం మరియు నల్ల నేరం తమిళనాడులో ప్రచురించబడిన పాంబు పంచాంగం నుండి తీసుకోబడింది. దాని ప్రకారం, పగలు మరియు రాత్రి 8 సమాన భాగాలుగా విభజించబడింది. వీటిలో ఏయే భాగాలు ఆ వ్యక్తికి అనుకూలమో, అననుకూలమో నిర్ణయించబడతాయి. అనుకూల కాలాలను గౌరీ పంచాంగం అంటారు. రాహుకాలం, యమగండం మరియు గుళిక కాలం మొదలైన వాటికి సంబంధించిన కాలాలను తొలగించిన తర్వాత ఇది లెక్కించబడుతుంది.

గౌరీ పంచవాగలే, ఒక కలం లేదా ఒక ముహూర్తం అంటే 3.75 నాగిగెలు లేదా 1.5 గంటలు. ఒక నాజిగె ఇరవై నాలుగు నిమిషాలకు సమానం. గౌరీ పంచాంగం ఈ రోజు ఒక వ్యక్తికి పగటిపూట పవిత్రమైన పనులను చేయడానికి మంచి సమయాన్ని అందిస్తుంది. దీనిని తమిళ సమాజం ఎక్కువగా అనుసరిస్తుంది. మీరు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్లయితే, నిర్వహించే ఏదైనా పనికి అనుకూలమైన ఫలితాలను అందించే మంచి సమయం ఇది.

గౌరీ పంచాంగం అనేది పగలు మరియు రాత్రిని పూర్తిగా పదహారు భాగాలుగా విభజించడం ద్వారా శుభ సమయాలను నిర్ణయించడానికి ఉపయోగించే పంచాంగం. గౌరీ పంచాంగం అనేది ప్రతిరోజూ సుమారు 1 1/2 గంటల 16 పీరియడ్‌లను కలిగి ఉన్న పట్టిక. 16 గంటలలో, మొదటి 8 గంటల వ్యవధి పగటి గౌరీని సూచిస్తుంది మరియు చివరి సగం రాత్రి గౌరీని సూచిస్తుంది. గౌరీ పంచాంగం కాలపు భాగాలు ఒక్కొక్కటి పేరు పెట్టబడ్డాయి మరియు ఈ సమయాలలో ప్రతి ఒక్కటి వాటిలో జరిగే చర్యలను ప్రభావితం చేసే గుణాన్ని కలిగి ఉంటాయి. చెడు గౌరీ సమయంలో చేపట్టే కార్యకలాపాలు వ్యక్తికి మరియు కార్యాచరణకు ఆటంకాలు సృష్టిస్తాయని నమ్ముతారు. రోజువారీ గౌరీ పంచాంగం సమయం సాధారణంగా సూర్యోదయంతో మొదలై సూర్యాస్తమయంతో ముగుస్తుంది. రాత్రి గౌరీ పంచాంగం సూర్యాస్తి మయం వద్ద ప్రారంభమవుతుంది మరియు మరుసటి రోజు సూర్యోదయం వరకు కొనసాగుతుంది.

గౌరీ పంచాంగంలోని సమయ విభాగాలు

1. ఉద్యోగం 2. అమృతం 3. రోగం 4. లాభం 5. ధనం 6. చోరం 7. విషం 8. సుఖం

సమయ విభాగాలలో, రోగం (వ్యాధి), చోరం (దొంగతనం) మరియు విషం (విషం) అశుభమైనవిగా పరిగణించబడతాయి. వాటిని చెడు కాలంగా పరిగణిస్తారు. మిగిలిన ఐదు మంచివిగా పరిగణించబడతాయి.

ఒక రోజును శుభ మరియు అశుభ కాలాలలో 8 భాగాలుగా విభజించారు. ఖగోళ శక్తులు ఎలా పనిచేస్తాయో మరియు నిర్దిష్ట సమయం ప్రకారం అవి ఇవ్వగల ఫలితాలు ఎలా ఉంటాయో మనలో చాలా మందికి తెలియదు. దీని కారణంగా, కొన్నిసార్లు మనం ఆశించిన ఫలితాలను పొందలేక బాధపడుతాము. గౌరీ పంచాంగం అనే పదం కొత్త ఉద్యోగం, కొత్త వ్యాపార ఒప్పందాలు మరియు కొత్త వ్యాపార భాగస్వామ్యాలకు అత్యంత అనుకూలమైన సమయం అని చెప్పబడింది. గౌరీ పంచాంగం గురించి ఈ రోజు అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇది వివాహాలు, గృహ ప్రవేశ వేడుకలు, కొత్త ఇంటి నిర్మాణం, కొత్త పెట్టుబడులు మొదలైన వాటికి ఉపయోగించబడుతుంది. భారతదేశంలో, అనేక పంచాంగాలు గౌరీ పంచాంగంతో పాటు శుభకాలం, చెడు సమయాలు, రాహుకాలం మరియు యమగండం వంటి అంశాలను ఉదహరిస్తున్నాయి. పై పాయింటర్లు అన్ని పంచాంగాలలో ఒకే విధంగా ఉంటాయి, కానీ ముహూర్తాలు వంటి ఇతర సూచికలు ఒక పంచాంగం నుండి మరొక పంచాంగానికి భిన్నంగా ఉండవచ్చు. మనం అందుబాటులో ఉన్న ఇతర పంచాంగాలను చూస్తే, వీటిని వాక్య పంచాంగం అంటారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయ పంచాంగం మరియు ఇది ఋషులు పఠించడం మరియు గ్రహ కదలికలను పాటలా చెప్పడం ఆధారంగా రూపొందించబడింది.

రోజువారీ గ్రహ కదలికలు, శుభ, అశుభ సమయాలు మాత్రమే సూచికలు అని కాదు, కానీ గౌరీ పంచాంగం నేడు శుక్ర, శని మొదలైన మహాదశల రూపంలో వర్తమాన మరియు భవిష్యత్తు కాలాలపై ఆధారపడి ఉంటుంది. పంచాంగం శుభ మరియు అశుభాలకు సూచనలను ఇస్తుంది. వాక్య పంచాంగంలో, మీరు ఖచ్చితమైన శుభ సమయాన్ని లెక్కించలేకపోవచ్చు, ఎందుకంటే ప్రతి గ్రహం ఉంచబడిన డిగ్రీలతో వ్యవహరించదు. ఈ డిగ్రీ వ్యవస్థ 30 డిగ్రీలు మరియు 12 రాశులు 360 డిగ్రీలు కలిగిన ప్రతి రాశిపై ఆధారపడి ఉంటుంది. ప్రతి రోజు మంచి లేదా చెడు సమయాలు ఉన్నాయి, వీటిని ప్రతి గ్రహం ఉంచిన డిగ్రీలను లెక్కించకుండా సులభంగా నిర్ధారించలేము. ఒక రాశిచక్రంలోని ప్రతి డిగ్రీలో ఉన్న గ్రహాలను ఉదహరించడం వలన డిగ్రీ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. ప్రతి రోజు 8సార్లు మరియు ఇది ప్రకృతిలో సాధారణం మరియు శాశ్వత పరిష్కారం కాదు. ఈ రోజు నల్ల నేరాన్ని నిర్ధారించడానికి ఏకైక చెల్లుబాటు అయ్యే పరామితి ప్రతి వ్యక్తిపై గణనీయమైన ప్రభావాన్ని చూపే జాతకాన్ని మరియు స్థానికుడి ప్రస్తుత కాలాన్ని పరిగణనలోకి తీసుకోవడం. జాతకంలో గ్రహం యొక్క స్థితిపై స్థానికుల కాలాలు ఆధారపడి ఉంటాయి

ఉపాధి హామీ పనుల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నాం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ప్రతి పని దగ్గర పని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరక్టర్ కె రామచంద్ర రావు తెలిపారు. ఫిబ్రవరి నెల వరకు ప్రతి వేతనదారుడికి వేతనం ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గరుగుబిల్లి మండలంలో గొట్టిపలని, రావుపల్లి, ఇతర పంచాయతీలలో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి ఆఖరు వారం వరకు పని చేసిన ప్రతి వేతనదారుడుకి చెల్లింపులు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.

మార్చి నెలలో చేసిన పనికి మాత్రం వేతనదారునికి వేతనం జమ కావలసి ఉందని ఆయన స్పష్టం చేశారు. మార్చి నెలలకు సంబందించిన బిల్లులు (ఎన్.టి.ఓ)లను ఎప్పటికప్పుడు ఎన్.ఐ.సి వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయడం జరిగింది, ఎన్.ఐ.సిలో పేమెంట్ జరిగిన వెంటనే నేరుగా లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమ అవుతుందన్నారు. మండలంలో జరుగుతున్న ప్రతి ఉపాధి హామీ పని దగ్గర అందుబాటులో ఉన్న పాత బెంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన బెంట్లు చిరిగిపోయిన ఎడల, ప్రభుత్వ సూచన ప్రకారం అక్కడ అందుబాటులో ఉన్నటు వంటి లోకల్ మెటీరియల్‌తో నీడ కొరకు పందిరిని వేతనదారులు, గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మెడికల్ కిట్స్ అందుబాటులో ఉన్న ప్రతి పంచాయతీలో పని దగ్గర ఉంచడం జరుగుతోందని ఆయన చెప్పారు. అందుబాటులో లేనటువంటి గ్రామ పంచాయతీలలో వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను, అవసరమైన మందులను ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. పనికి వచ్చే ప్రతి వేతనదారుడు తనతో పాటు రెండు లీటర్ల నీటిని తెచ్చుకోవాలని సూచనలు చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా పనికి వచ్చిన ప్రతి వేతనదారుడు తనతో పాటు నీటిని తేవడం జరుగుతోందని ఆయన వివరించారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి గంటకి వాటర్ తాగడానికి వాటర్ బెల్ మాదిరి కాన్సెప్టితో ఒక పది నిమిషాలు పాటు నీరు తాగడానికి అనువుగా పనిని కొంతసేపు ఆపడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మండలంలో పని ఉదయం 6 గంటలకు మొదలై 10:30 వరకు సాగుతుందని, మధ్యాహ్నం నాలుగు గంటలకు మొదలై ఆరు గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు.

వేసవి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దిగువ వివరించిన విధంగా వేసవిలో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ప్రత్యేక రైలును నడపాలని రైల్వే నిర్ణయించింది:

సికింద్రాబాద్ - సంత్రాగచ్చి - సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (07223/07224)

1. రైలు నెం. 07223 సికింద్రాబాద్ - సంత్రాగచ్చి సమ్మర్ స్పెషల్ రైలు సికింద్రాబాద్ నుండి 19, 26 ఏప్రిల్, 3, 10, 17, 24, 31 మే, 7, 14, 21 మరియు 22వ తేదీలలో జూన్-204 తేదీలలో జూన్-204కి చేరుకుంటుంది. 19:55 గంటలకు మరియు 19:57 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 10.30 గంటలకు సంత్రా గచ్చి చేరుకుంటుంది. (11 పర్యటనలు)

2. తిరుగు దిశలో, రైలు నెం.07224 సంత్రాగచ్చి - విశాఖపట్నం వేసవి ప్రత్యేక రైలు సంత్రాగచ్చి నుండి 20, 27 ఏప్రిల్, 4, 11, 18, 25 మే, 1, 8, 15, 22 జూన్ మరియు 22294 తేదీల్లో మధ్యాహ్నం 12.20 గంటలకు బయలుదేరుతుంది. 02:03 గంటలకు దువ్వాడ చేరుకుని, మరుసటి రోజు తెల్లవారుజామున 02:05 గంటలకు బయలుదేరి 14.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. (11 పర్యటనలు)

కూరు: 1వ ఏసీ కమ్ 2వ ఏసీ-1, 2వ ఏసీ-2, 3వ ఏసీ-1, స్లీపర్ క్లాస్-12, జనరల్ సెకండ్ క్లాస్-4, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/ డిసేబుల్డ్ కోచ్‌లు-2.

స్టాప్‌లు: నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామ్‌లకోట, అనకాపల్లి, దువ్వాడ, విజయనగరం, పలాస, బెర్హామ్‌పూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ మధ్య ఎస్ ఖాండర్‌నగర్ రోడ్ మరియు సంత్రాగచి రెండు దిశలు.

సికింద్రాబాద్ - పాలిమార్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (07225/07226)

1. రైలు నెం. 07225 సికింద్రాబాద్ - పాలిమార్ సమ్మర్ స్పెషల్ రైలు సికింద్రాబాద్‌లో 15, 22, 29 ఏప్రిల్, 6, 13, 20, 27వ తేదీల్లో సాయంత్రం 04.30 గంటలకు బయలుదేరుతుంది. ఇది జూన్ 3, 10, 17 మరియు 24 తేదీల్లో దువాకు చేరుకుంటుంది. 14:30 గంటలకు మరియు 14:35 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 06.05 గంటలకు పాలిమార్ చేరుకుంటుంది. (11 పర్యటనలు)

2. తిరుగు దిశలో, రైలు నెం.07226 పాలిమార్ - సికింద్రాబాద్ వేసవి ప్రత్యేక రైలు పాలిమార్ నుండి 16, 23, 30 ఏప్రిల్, 7, 14, 21, 28 మే, 4, 11, 18 మరియు 20254 తేదీల్లో ఉదయం 10.00 గంటలకు బయలుదేరుతుంది. 01:25 గంటలకు దువ్వాడ చేరుకుని, మరుసటి రోజు ముందుగా 01:30 గంటలకు బయలుదేరి 13.00 గంటలకు (11 ట్రిప్పులు) సికింద్రాబాద్ చేరుకుంటుంది.

కంపోజిషన్: ఈ జంట రైళ్లలో 1వ ఏసీ కమ్ 2వ ఏసీ-1, 2వ ఏసీ-2, 3వ ఏసీ-1, స్లీపర్ క్లాస్-12, జనరల్ సెకండ్ క్లాస్-4, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/ డిసేబుల్డ్ కోచ్‌లు-2 ఉంటాయి.

స్టాప్‌లు: కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట్, తుని, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బెర్హంపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్, ఖుర్దా రోడ్, బాలాగ్‌పూర్, భద్రాగ్, కటక్ మధ్య, బాలాగ్‌పూర్, భద్రాగ్, రెండు వైపులా సికింద్రాబాద్, పాలిమార్.

ఈ ప్రత్యేక రైళ్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

గోశాలల్లో గోవులు గోల,కనీస సదుపాయాలు లేక ప్రాణాలు కోల్పోతున్న గోమాతలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హిందువులు అత్యంత ఆరాధించే మూగ జీవుడు, దేవుడు గోమాత. అదే ఆవు. ఇదే గోవును అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా భావిస్తారు ముస్లింలు. ఇపుడు ఇదే జంతువుని సెంట్రల్ పాయింట్‌గా చేసుకొని హిందూ మతస్తులు కాదు మతోన్మాదులు పెద్ద ఉద్యమాలు చేస్తూ పెద్ద పదవులు పొందుతున్నారు. ఇదే జంతువు మాంసాన్ని ఇతర దేశాలకి ఉత్పత్తి చేస్తున్నారు ఇదే హిందువు పెద్దలు. హిందువులు గోవును ఎందుకు పూజ చేస్తారంటే గోవు పుట్టినప్పుడు నుంచి చనిపోయేంత వరకు అన్ని విధాలుగా మానవుడికి ఉపయోగం ఉండే జంతువు కాబట్టి. గోవు పేడ, గో మూత్రం, గోవు పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి, కొమ్ములు ఇది బ్రతికి ఉన్నపుడు ఉపయోగం ఉండే వస్తువులు, ఇదే వస్తువులుతో లక్ష కోట్లు రూపాయలు వ్యాపారం చేస్తున్నారు పతంజలి వారు. అందుకే గ్రామాల్లో ఒక ఆవు ఉంటే ఒక కుటుంబం సులభంగా జీవితం గడిపిన సందర్భాలు ఉన్నాయి. అది చనిపోయినా, తరువాత కూడా ఇదే జంతువు మాసంతో వేల కోట్లు బిజినెస్ చేస్తున్నారు. అంటే ఈ మూగ జంతువు బ్రతికినన్నాళ్ళు, చనిపోయినపడు కూడా మానవునికి అన్ని విధాలుగా సేవ చేస్తైంది. వెళ్లిపోతున్నపుడు కూడా నరకం అనుభవిస్తూ చనిపోతుంది. ఇపుడు విశాఖపట్నం నడిబొడ్డున వెంకోజిపాలెంలో ఉన్న శ్రీ జనానంద్ ఆశ్రమంలోని గోశాలలో గోమాతలు నరకం అనుభవిస్తూ మరణం పొందుతున్నాయి. గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యాపారులను ఎక్కడికక్కడ గోసంరక్షణ ఉద్యమకారులు అడ్డుకొని పోలీసులకి అప్పజెప్పడం లేదా గోశాలలకి అప్పజెప్పడం జరుగుతుంది. తరువాత ఈ రక్షణ కారులు మరి చూడరు. వాటి సంరక్షణ కూడా వారికి అనవసరం. వారికి పట్టినిటే వస్తే చాలు. అందుకే వీరిని మతోన్మాదులు అంటారు. ప్రభుత్వ అధికారులు, అదే పోలీసులు అపుడపుడు మేము కూడా గో రక్షణకి ఉన్నామని వ్యాపారులు తరలించే వాహనాలను పట్టుకొని వెంకోజిపాలెం ఆశ్రమానికి తరలింపు చేస్తున్నారు. ఇక్కడ గోశాలలో ఆవు పులె గోవులు మధ్యలో ఉన్నది. దీన్ని బట్టి ఇక్కడ పరిస్థితులు ఎంత ఘోరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 50 ఆవులు ఉండాల్సిన చోట 100 పైగా ఆవులను ఉంచుతున్నారు. ఇక్కడ వీటికి నీరు ఉండదు, నీడ ఉండదు. ఆహారం ఉండదు. ఇలాంటి ఇబ్బందుల్లో ప్రతి నెల ఇక్కడ గోవులు మృత్యువాత పడుతున్నాయి. ఇది ఇక్కడ వీరికి సహజంగా ఉంటుంది. మూడు రోజుల క్రితం పాయకరావు పేట పోలీసులు రెండు పెద్ద లారీల ఆవులను పట్టుకున్నారు. అవి వెంకోజిపాలెం తీసుకోచ్చారు. అక్కడకి వచ్చిన ఆవులను ఒక స్వచ్ఛంద సేవా సర్కర్స్ అడ్డుకున్నారు. ఇక్కడ ఉన్న ఆవులకి సదుపాయాలు లేక చనిపోతున్నాయని, మరల ఎందుకు ఇక్కడకి తీసుకోచ్చారని ఆవేదన చెందారు. ఇంత జరిగినా అధికారులు కానీ, పాలిటిక్స్ పెద్దలు గాని, గో ఉద్యమకారులు గాని, ఆశ్రమ పెద్దలు గాని ఏమి పట్టనట్లు వ్యవహారం చూస్తూ ఉన్నారు. ఇప్పటికైనా నిజమైన గో సమరక్షకులు ఇటు వైపు చూడాల్సిన అవసరం ఉంది. లేనట్లయిన ఈ గోశాల ఆశ్రమం ఒక అనధికార కబేలాగా తయారయ్యే అవకాశం ఉంది.

అప్పన్న ఆలయంలో అపూర్వ ఘట్టం

సింహాద్రినాథుడిని తాకిన సూర్యకిరణాలు

సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రత్యక్ష నారాయణుడైన సూర్యభగవానుడు తన కిరణ స్పర్శతో దేవదేవుడిని అభిషేకించిన అద్భుత సన్నివేశం మంగళవారం సాయంత్రం భక్తులను ఆధ్యాత్మిక పరవశానికి గురి చేసింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాస్తమయం సమయంలో సూర్య కిరణాలు అప్పన్న స్వామిని తాకాయి. ఏటా ఉగాది రోజున జరిగే ఈ అపురూప దృశ్యాన్ని కనులారా దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భానుడు పడమర కనుమల్లోకి వాలుతుండగా ఆలయ రాజగోపురం నుంచి అరుణ కిరణాలు అప్పన్న స్వామిని చేరుకున్నాయి. భక్తులు గోవింద నామస్మరణతో ఈ దృశ్యాన్ని తిలకించి పరవశులయ్యారు. కొన్నేళ్లుగా వాతావరణం అనుకూలించక కిరణ స్పర్శను దర్శించుకునే భాగ్యం భక్తులకు కలగలేదు. ఈసారి ఎలాంటి అవాంతరాలు లేకపోవడంతో అద్భుత దృశ్యం సాకారమైంది. ఈవో సింగల శ్రీనివాసమూర్తి, వైదికుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

మార్కులు వేయకపోతే చేతిబడి చేయిస్తా

మార్కులు వేయకపోతే చేతిబడి చేయిస్తా అంటూ తన జవాబుపత్రంలో రాసిన ఒక పదోతరగతి విద్యార్థి. వివరాల్లోకి వెళ్తే. చీరాలలో 'నాకు మార్కులు వేయకపోతే మా తాత చేత చేతబడి చేయిస్తా.' ఇదీ ఇటీవల పదోతరగతి పబ్లిక్ పరీక్ష రాసిన ఓ విద్యార్థి సమాధానం. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనం నిర్వహించారు. తెలుగు సబ్జెక్టులో రామాయణం ప్రాశస్త్యం గురించి వివరించండి అన్న ప్రశ్నకు ఒక విద్యార్థి తగిన సమాధానం రాయకుండా 'నాకు మార్కులు వేయకపోతే మా తాత చేత చేతబడి చేయిస్తా' అని రాయడంతో పాపిద్యాయిని అవాక్కయ్యారు. వెంటనే జవాబుపత్రాన్ని పై అధికారులకు చూపించారు. అయితే, సదరు విద్యార్థికి వందకు 70 మార్కులు రావడం విశేషం. మరో జవాబుపత్రంలో రామాయణంలో పాత్ర స్వభావం గురించిన ప్రశ్నకు 'మంధర శివాజీ మహారాజును తీసుకుని దండకారణ్యానికి వెళ్లింది' అని రాయడంతో ఉపాధ్యాయులు విస్తుపోయారు.

ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి - కలెక్టర్‌కు ఫిర్యాదు

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ ఫార్మసిటీలో ఆదివారం జరిగిన ప్రమాదాలపై సమగ్రమైన విచారణ చేసి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జాయింట్ కలెక్టర్ జాహ్నవిని కలిసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ లేఖలో అపిటోరియా, అల్కలి మెటల్స్ పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడ్డ కార్మికులందరికీ మెరుగైన వైద్యం అందించాలని, పనిపై శిక్షణ ఇవ్వాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, భద్రత ప్రమాణాలు పాటించాలని, అధిక పని ఒత్తిడి, అధిక పనిగంటలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జరిగిన ప్రమాదాల్లో కార్మికులు తమ ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గాయపడ్డ కార్మికులు పూర్తిగా కోలుకునే వరకు వేతనం, నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో సమగ్ర విచారణ చేయించి యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రముఖ సంగీత విద్వాంసుడు డాక్టర్ పప్పు వేణుగోపాలరావు కన్నుమూత



చెన్నై(పడవళని),: ప్రముఖ విద్వాంవేత్త, సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు, రచయిత డాక్టర్ పప్పు వేణుగోపాల రావు(75) గుండెపోటుతో ఆదివారం రాత్రి చెన్నైలోని మలర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మంగళవారం టీనెంట్ నగర్‌లో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో 1948 జూన్ 30న జన్మించిన వేణుగోపాలరావు ఎమ్మార్ కళాశాలలో ఇంగ్లిష్, తెలుగు, సంస్కృతంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. అనంతరం తెలుగు, సంస్కృతంలో డాక్టరేట్ పొందారు. విశాఖపట్నం ఏపీఎస్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా చేశారు. 1980 నుంచి 'అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్'లో ఉద్యోగంలో చేరి 2008లో దక్షిణ భారత ప్రాంతానికి 'అసోసియేట్ డైరెక్టర్ జనరల్'గా పనిచేసి పదవీ విరమణ పొందారు. అంగ్ల దినపత్రిక 'ది హిందూ'లో పుస్తకాలపై సమీక్షలు రాసేవారు. కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్యంపై అనేక ప్రసంగాలు చేశారు. తెలుగు, సంస్కృత భాషల్లో నిర్వహించిన అష్టావధానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రముఖ సంగీత సభ మ్యూజిక్ అకాడమీకి కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

గ్రీన్ టీతో వచ్చే అనారోగ్య సమస్యలు

గ్రీన్ టీ అంటేనే సహజంగా లభించే ఒక దివ్యమైన ఔషధం అనే పేరు ఉంది. చాలామందిలోనూ ఇలాంటి భావనే ఉంటుంది. కానీ గ్రీన్ టీతో కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి అనే విషయం తెలిస్తే షాక్ అవుతారు. ఎందుకంటే చాలామందికి గ్రీన్ టీతో వచ్చే లాభాలే తెలుసు కానీ గ్రీన్ టీ కూడా హాని చేస్తుంది అనే విషయం చాలామందికి తెలియదు. ఏంటీ.. కొలెస్ట్రాల్ కరిగించి, అధిక బరువు తగ్గించి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే గ్రీన్ టీ తో కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా అని ఆశ్చర్యపోతున్నారా ? ఔను మీరు చదివింది నిజమే. ఇంతకీ ఆ సైడ్ ఎఫెక్ట్స్ ఏంటివి అనేవి తెలియాలంటే మనం మరిన్ని డీటేల్స్ లోకి వెళ్లాల్సిందే.

చాలామందిలో గ్రీన్ టీ ఆరోగ్యానికి మంచిది అనే భావన ఉంటుంది కనుక దీనిని ఎంత ఎక్కువ తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది అనే అపోహ కూడా ఉంటుంది. కానీ వాస్తవానికి గ్రీన్ టీ మోతాదుకు మించి కప్పులకు కప్పులు తాగితే లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయి. అది ఆరోగ్యానికి మేలు కంటే చేసే చేటే ఎక్కువ.

ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగితే కొంతమందికి కడుపులో మంట రావడంతో పాటు అది అసిడిటి సమస్యకు దారి తీసే ప్రమాదం లేకపోలేదు. గ్రీన్ టీలో ఉండే కంటెంట్స్ శరీరంలో ఐరన్, క్యాల్షియం వంటి ఇతర పోషకాలను గ్రహించడంలో అడ్డుపడతాయి. ఫలితంగా ఎముకలు బలహీనపడే ప్రమాదం లేకపోలేదు.

గ్రీన్ టీని ఎక్కువగా తీసుకోవడం వల్ల అది శరీరంలో ఐరన్ సంగ్రహించే ప్రక్రియను అడ్డుకుంటుంది. ఇది క్రమక్రమంగా ఐరన్ లోపానికి దారి తీస్తుంది. గ్రీన్ టీలోనూ కెఫైన్ ఉంటుంది. రోజులో ఎక్కువసార్లు గ్రీన్ టీ సేవించడం వల్ల శరీరంలో కెఫైన్ కంటెంట్ ఎక్కువై అది తలనొప్పికి దారితీస్తుంది.

గ్రీన్ టీని అధిక మోతాదులో సేవించడం వల్ల నిద్రలేమి సమస్యకు దారితీస్తుంది అని హెల్త్ కేర్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. గ్రీన్ టీని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరంలో అధిక మొత్తంలో చేరే కెఫైన్ మీ మెదడుకు రక్తం సరఫరా కాకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా మోషన్ సిక్‌నెస్ అనే అనారోగ్య సమస్య తలెత్తుతుంది.

గ్రీన్ టీలో టానిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది ఎక్కువ మొత్తంలో తీసుకుంటే... కళ్ళ తిరగడం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. గ్రీన్ టీని ఎక్కువగా సేవిస్తే.. అది మీ కాలేయంపై దుష్ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. గ్రీన్ టీ అధికంగా సేవించే వారిలో లివర్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

రోజ్ వాటర్ తో మీ ముఖాన్ని మెరిపించండిలా..!

రోజ్ వాటర్ గురించి అందరికీ తెలుసు. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. బ్యూటీని పెంచే ప్రొడెక్ట్స్ లో ఇది కూడా ఒకటి. ఫేస్ ని సాఫ్ట్ గా, మురికి లేకుండా చేస్తుంది. రోజ్ వాటర్ తో చర్మ సౌందర్యం పెంచుకోవచ్చని అందరికీ తెలుసు కానీ.. దీన్ని వాడాలో.. ఎలా వాడితో మంచి రిజల్టు ఉంటాయో చాలా మందికి తెలీవు. రోజ్ వాటర్ ని కూడా రోజూ వాడొచ్చు. దీంతో ఎలాంటి నష్టాలు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే కొన్ని కెమికల్స్ కలిపిన రోజ్ వాటర్స్ కూడా మార్కెట్లో దొరుకుతాయి. ఈ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు వహించాలి.

రోజ్ వాటర్ ని డైలీ వాడితే మీ ముఖం ఫ్రెష్ గా, క్లీన్ గా, నీట్ గా ఉంటుంది. ఇన్ ఫెక్షన్స్ రాకుండా దూరమవుతాయి. వృద్ధాప్య లక్షణాలు దూరమవుతాయి. చర్మం కూడా హైడ్రేట్ అవుతుంది. రోజ్ వాటర్ ని కేవలం ముఖానికి మాత్రమే కాదు. ఫేస్ కి కూడా వాడొచ్చు. ముడతలు రాకుండా, చర్మం పొడిబారకుండా ఉంటుంది.

చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది: రోజ్ వాటర్.. చర్మాన్ని యంగ్ గా చేయడంలో బాగా వర్క్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం గా ఉంటాయి.. కాబట్టి స్కిన్ ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడుతుంది. అలాగే కొల్లాజెన్ ను ఉత్పత్తి చేస్తుంది. మచ్చలు, ముడతలు తగ్గి స్కిన్ టోన్ మారుతుంది.

ఎలా వాడితే బెనిఫిట్: రోజ్ వాటర్ ని టోనర్ లాగా వాడవచ్చు. అలాగే మేకప్ రిమూవర్ గా యూజ్ చేయవచ్చు. రోజ్ వాటర్ తో మేకప్ ఈజీగా పోయిస్తుంది. స్కిన్ కూడా మాయిశ్చరైజ్ గా ఉంటుంది. గులాబీ నీళ్లను తరచూ క్రమం తప్పకుండా వాడితే ఇన్ ఫెక్షన్స్ రాకుండా చేస్తుంది.

రోజ్ వాటర్ నకిలీదని ఎలా గుర్తించాలి: రోజ్ వాటర్ లో కూడా చాలా నకిలీవి తయారవుతున్నాయి. వీటిని చూడగానే కనిపెట్టవచ్చు. రంగు, వాసన కాస్త వేరేలా ఉంటాయి. రోజ్ వాటర్ ఫ్లవర్ స్మెల్ లో కాకుండా.. సెంట్ స్మెల్ లో వస్తే ఇది నకిలీదని ఈజీగా గుర్తిం చవచ్చు. అలాగే నకిలీ రోజ్ వాటర్ యూజ్ చేయగానే.. స్కిన్ పై దురద వస్తుంది. స్వచ్ఛమైన రోజ్ వాటర్ ఎప్పుడూ దురద, అలర్జీ సమస్యల్ని కలిగించదు.

డయాబెటీస్‌ని తరిమేసే పౌడర్ .!

ప్రస్తుతం ఇప్పుడు అందర్నీ వేధించే సమస్య డయాబెటీస్. మారిన ఆహారపు అలవాట్లు, జీవన విధానం కారణంగా.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. చిన్న వయసులోనే మధుమేహం సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మరీ ట్రీట్మెంట్లు తీసుకుంటున్నారు. ట్రీట్మెంట్ తీసుకుని.. ఎంత కంట్రోల్ లో ఉన్నా కూడా రోజు రోజుకూ ఈ వ్యాధి తీవ్రతరం అవుతూనే ఉంటుంది. దీంతో నచ్చిన ఆహారం తినలేక.. నోరు కట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే డయాబెటీస్ ను కంట్రోల్ లోకి తీసుకొచ్చే ఎన్నో రకాల పుడ్స్ గురించి, డ్రింక్స్ గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు మొత్తానికి డయాబెటీస్ ను తరిమేసే మంచి దివ్యౌషధం గురించి తెలుసుకోబోతున్నాం.

స్టీవియా ఆకులు.. చాలా మందికి వీటి గురించి తెలీవు. ఈ ఆకులు తియ్యగా ఉంటాయి. ఈ ఆకుల పొడి మనకు ఎక్కడైనా లభిస్తుంది. మధుమేహం ఉన్న వారు చక్కెరకు బదులుగా దీన్ని వాడుకోవచ్చు. అలాగే డయాబెటీస్ ను కొద్ది రోజుల్లోనే కంట్రోల్ లోకి తీసుకొస్తుంది. క్రమం తప్పకుండా ఈ ఆకుల పొడిని వాడితే.. షుగర్ ను పూర్తిగా నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. డయా బెటీస్ ఉన్న వారికి ఇది బెస్ట్ అని చెప్పవచ్చు. ఎందుకంటే తీపి తినలేమని బాధ పడుతూ ఉంటారు. అలాంటి వారు ఈ పొడిని ఉపయోగించి స్వీట్లు కూడా తయారు చేసుకోవచ్చు.

పంచదార, బెల్లం వంటి వాటికి బదులు ఈ స్టీవియా ఆకుల పొడిని వాడుకోవచ్చు. టీ, కాఫీ, జ్యూస్ లు, టిఫిన్స్ లోకి, లస్సీ, చేడి చేడి పదార్థాల్లోకి ఇలా ఈ ఆకుల పొడిని తీసుకోవచ్చు. స్టీవియా ఆకుల్లో క్యారలీలు, ప్రొటీన్, ఫైబర్, ఫ్యాట్ వంటి పోషకాలు ఉండవు. కాబట్టి ఈ ఆకులను హ్యాపీగా జీర్ణం అవుతుంది. ఇంకా ఈ పొడితో మరి కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి.

ఈ పొడిని వాడటం వల్ల షుగర్ మాత్రమే కాకుండా.. అస్థమా, శ్లేష్మాలు, దగ్గు, పిల్లికూతలు వంటి వాటిని కూడా తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బ్లడ్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ల బారిన పడకుండా ఉండొచ్చు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

జీడిపప్పని అలా అస్సలు తినొద్దు..

స్వీట్స్‌లో ఎక్కువగా వాడే జీడిపప్పు ఎక్కువగా తింటారు. అదే విధంగా. జీడిపప్పుతోనే చాలా కాజు కట్లీ కూడా చేస్తారు. అదే విధంగా, చాలా కాజు బిర్యాని, కాజు పస్లెర్ వంటి ఎన్నో వంటలు చేస్తారు.అయితే, దీనిని ఎలా తినాలి. ఎప్పుడు తినాలి. ఎంత మోతాదులో తినాలో తెలియకపోతే చాలా సమస్యలు వస్తాయి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

జీడిపప్పు.. జీడిపప్పులో రిచ్ ఫైబర్ ఉంటుంది. అదే విధంగా, గుండెకి మేలు చేసే ఫ్యాట్స్, కాపర్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి బ్రెయిన్ హెల్త్‌ని మెరుగ్గా చేయడమే కాకుండా, ఇమ్యూనిటీని పెంచి బోన్ హెల్త్‌ని కాపాడుతుంది.

ఫ్రై చేయడం.. సాధారణంగా ఫ్రై చేయడం అన్ హెల్థీ అంటారు కానీ, వీటిని ఇలా ఫ్రై చేసే అందులో ట్యాక్సిన్స్ దూరమవుతాయి. కాల్చినవి జీడిపప్పు మంచివే. వాటిని అలానే తినాలి. అయితే, వీటిని నీటిలో నానబెట్టి కూడా తినొచ్చు. అప్పుడే ఆ పోషకాలు అందుతాయి.

ట్యాక్సిన్స్ కూడా.. అదే విధంగా పెంకుతో ఉన్న జీడిపప్పులని కాల్చి లేదా ఎండబెట్టి జీడిపప్పులని తీసుకొస్తారు. దీనిని కాల్చినప్పుడు టాక్సిన్స్ కూడా దూరమవుతాయి. అందుకే వీటిని ఇలా ప్రాసెస్ చేయడం మంచిది. ప్రాసెస్ చేసిన జీడిపప్పులు మంచివి.

అలర్జీ.. అన్ని పుడ్స్ అందరికీ పడవు. కొంతమందికి అలర్జీ సమస్యలు వస్తాయి. అదే విధంగా వాపు, ఎన్నో సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, నట్ అలర్జీ ఉన్న వారు పచ్చి జీడిపప్పులు తింటే పుడ్ అలర్జీ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, కొన్ని తినగానే ఏమైనా సమస్యలొస్తే వాటిని తినడం ఆపేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. అదే విధంగా వీటిని ఎక్కువగా తీసుకోవడం కూడా మంచిది కాదు.

అలా ఫ్రై చేయొద్దు... అయితే, చాలా మంది జీడిపప్పులు ప్రాసెస్ అయ్యాక వాటిని నూనెలో వేసి కారం, ఉప్పు చల్లి మసాలా కాజులా తింటారు. ఇలా ఫ్రై చేసే ప్రాసెస్‌లో అందులోని పోషకాలన్నీ దూరమవుతాయి. కాబట్టి, అలా అస్సలు చేయొద్దొని గుర్తుపెట్టుకోండి. అదే విధంగా, మంచివి కదా అని ఎక్కువగా తినకపోవడమే ఆరోగ్యకరమని గుర్తుపెట్టుకోండి.

పళ్లు ఎందుకు పుచ్చిపోతాయి?

చాలా మందికి పళ్లు పుచ్చిపోతుంటాయి. మరి కొందరికి చిగుళ్లు ఎవుడూ వాచిపోతూ ఉంటాయి. సరైన ఆహారం తినకపోవడమే ఈ లక్షణాలకు కారణమని వైద్యులతో పాటు పౌష్టికాహార నిపుణులు చెబుతుంటారు. పళ్లు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాలంటే ఎలాంటి ఆహారం తినాలో వారు చూసిస్తున్నారు.

కూరగాయలు, పళ్లలో ఫైబర్ ఉంటుంది. ఇది పళ్లపై ఉన్న బ్యాక్టీరియాను, పాచిని తొలగించటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉదాహరణకు యాపిల్స్‌లో ఉండే మాలిక్ యాసిడ్ - పళ్లపై పొరను శుభ్రం చేస్తుంది. అంతేకాకుండా వీటిలో ఉండే విటమిన్లు.. ఇతర పోషక పదార్థాలు పళ్లను, చిగుళ్లను బలోపేతం చేస్తాయి.

పాలు, పెరుగు, చీజ్ వంటి పదార్థాల్లో కాల్షియం, పాస్ఫరస్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బలమైన పళ్లకు, చిగుళ్లకు మేలు చేస్తాయి. టేపల్లో ఓమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి చిగుళ్లు అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతూ ఉంటాయి.

డ్రై ఫ్రూట్స్‌లో ఫైబర్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. వీటిలో ఉండే పాచికుండా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా ఇవి పళ్లపై బ్యాక్టీరియా చేరకుండా కాపాడతాయి. ప్రతి రోజు ఆహారం తిన్న తర్వాత కొన్ని పదార్థాలు నోటిలో ఉండిపోతాయి. వీటిని వెంటనే శుభ్రం చేసుకోవితే రకరకాల సమస్యలు ఏర్పడతాయి. దీనితో పాటుగా తరచూ నీటిని తాగుతూ ఉంటే నోటిలో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. ఇవి నోటిని శుభ్రం చేయటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చూయింగ్ గమ్సును తినటం వల్ల కూడా లాలాజలం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అయితే చ్యూయింగ్ గమ్‌లో చక్కెర ఉంటుంది. అందువల్ల సుగర్ ఫ్రీ చ్యూయింగ్ గమ్‌ను తినటం మంచిదని అభిప్రాయపడుతున్నారు.

పరగడపున ఈ నీటిని తాగితే బరువు తగ్గడమే కాదు.. మరెన్నో లాభాలు

సోంపు, యాలకులు.. ఇవి రెండు కూడా వేర్వేరుగా ప్రత్యేక గుణాలు కలిగి ఉన్నాయి. సాధారణంగా ఫుడ్ తిన్నాక చాలా మంది వీటిని తీసుకుంటారు. దీని వల్ల జీర్ణ సమస్యలతో పాటు నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. అయితే, వీటిని వాడడం వల్ల మరిన్ని సమస్యలు కూడా దూరమవుతాయట. అవేంటో తెలుసుకోండి.

సోంపులోని పోషకాలు..

అదే విధంగా, సోంపులో ఫైబర్, ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా వీటిని తీసుకోవడం మంచిది.

యాలకుల్లోని గుణాలు.. యాలకుల్లో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంలు ఉంటాయి. వీటితో పాటు విటమిన్స్, సైబోఫ్లేవిన్, నియాసిన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే వీటిని ఎన్నో ఔషధాల తయారీలోని వాడుతున్నారు .

జీర్ణక్రియ.. ఈ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఈ టీని తాగితే పేగు కదలికలు మెరుగవుతాయి. ఈ టీని రోజూ ఉదయం పరగడపున తాగితే మలబద్ధకం, అసిడిటీ, అజీర్ణం సమస్యలు తగ్గుతాయి.

పీరియడ్స్ ప్రాబ్లమ్స్.. కొంతమంది మహిళల్లో ఇరెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఉంటుంది. అలాంటి వారు ఈ యాలకులు, సోంపుతో తయారైన టీని తీసుకుంటే ఆ సమస్య చాలా వరకూ దూరమవతుంది. ఇందులోని విటమిన్లు, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమస్యని తగ్గిస్తాయి. అంతేనా, పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పులు కూడా దూరమవుతాయి.

వాపు.. సోంపు, యాలకుల టీ తాగడం వల్ల శరీరంలో వాపు సమస్య తగ్గుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. దీంతో బాడీలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. ఈ టీని రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆర్థరైటిస్, కీళ్ళ నొప్పులు, వాపు వంటి సమస్యలు దూరమవుతాయి.

సోంపు, యాలకుల టీ.. అయితే, ఈ రెండింటితో కలిపి టీ తయారు చేయొచ్చు. ఈ టీని ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతాయి. సీజనల్, ఇన్ఫెక్షన్ల కారణంగా వచ్చే సమస్యల్ని ఈ టీ దూరం చేస్తుంది.

బరువు తగ్గడం.. ఎంతో మంది బరువు తగ్గాలని ట్రై చేస్తుంటారు. అలాంటి వారు ఉదయాన్నే ఈ టీని తాగితే అందులోని ఫైబర్, ఆక్సిడెంట్స్, బాడీలోని అదనపు కొవ్వుని తగ్గిస్తాయి. దీనిని రెగ్యులర్‌గా తాగితే జీవక్రియ పెరిగి బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

నల్ల యాలకులు తెలుసా..

యాలకులు అనగానే సాధారణంగా లేత ఆకు పచ్చ రంగులో ఉండే చిన్న యాలకుల గురించే చాలా మందికి తెలుసు. కానీ, ఇందులో పెద్ద యాలకులు ఉంటాయి. ఇవి కాస్త నలుపు రంగులో ఉంటాయి. వీటిని తీసుకుంటే చాలా సమస్యలు దూరమవుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్, విటమిన్ సి, పొటాషియం, మొదలైన ముఖ్య పోషకాలు ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి.

కిడ్నీ సమస్యలు.. చాలా మంది అనేక కారణాలతో కిడ్నీ సమస్యలతో బాధపడతారు. అలాంటి వారు రెగ్యులర్‌గా పెద్ద యాలకులని ఆహారంలో చేర్చుకుని తింటే.. ఇవి బాడీ నుండి ట్యాక్సిన్స్ దూరం చేయడమే కాకుండా మూత్ర విసర్జనకి సంబంధించిన సమస్యల్ని కూడా దూరం చేస్తుంది.

నోటి బ్యాక్టీరియా.. ఈ పెద్ద యాలకులు తీసుకుంటే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా దూరమవుతుంది. చిగుళ్ళ ఇన్ఫెక్షన్, దంతాల ఇన్ఫెక్షన్ దూరమవుతుంది. నోటి దుర్వాసన తగ్గించడంలో కూడా చాలా బాగా పనిచేస్తుంది.

కడుపు సంబంధిత సమస్యలు.. పెద్ద యాలకులని తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి. చాలా మందికి ఆకలి ఉండదు. అలాంటి సమస్యని దూరం చేయడంలో యాలకులు హెల్ప్ చేస్తాయి. ఈ యాలకులు తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటిని తీసుకోవాలంటే పెద్ద యాలకులు తీసుకుంటే కడుపు ఉబ్బరం వంటి సమస్యలు దూరమవుతాయి.

రక్తప్రసరణ.. పెద్ద యాలకుల్లో విటమిన్ సి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ, రక్త ప్రసరణని మెరుగ్గా చేస్తాయి. ఇవి చర్మాన్ని అందంగా మార్చి మెరిసేలా చేస్తుంది.

గుండె ఆరోగ్యం.. పెద్ద యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్ ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి గుండె పనితీరుని మెరుగ్గా చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. గుండె కండరాల కణజాలంపై బాగా పనిచేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి.

ఆహారంలో పెరుగును ఎందుకు తినాలి?

చాలా మందికి పెరుగు అంటే ఏమాత్రం ఇష్టం ఉండదు. అనేక మంది దీన్ని ఆరగించేందుకు ఇష్టపడరు. అయితే, పెరుగు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ విషయాన్ని అనేక మంది న్యూట్రిషన్లతో పాటు వైద్యులు కూడా చెప్పారు. అసలు ఆహారంలో పెరుగు తీసుకోవడం వల్ల కలిగే లాభ నష్టాలు ఏంటో పరిశీలిద్దాం.

పెరుగులో మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బ్యాక్టీరియా కడుపులోని యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తూ ఉంటుంది. అందువల్ల ఆహారం తిన్న పెరుగు తినమంటారు. లేదా మజ్జిగ తాగమంటారు. కొందరికి కడుపునెప్పి తరచు వస్తూ ఉంటుంది. విరోచనాలు కూడా ఆవుతూ ఉంటాయి. దీనికి బిలోఫిలియా అనే బ్యాక్టీరియా కారణం. ఈ బ్యాక్టీరియాను ఎదుర్కోవటంలో పెరుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

పెరుగులో కాల్షియం, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పెరుగులో కొవ్వు ఎక్కువ ఉంటుందని దీని వల్ల గుండెకు ఇబ్బంది కలుగుతుందని కొందరు భావిస్తారు. కానీ పెరుగు మంచి కొలస్ట్రాల్‌ను పెంపొందించటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువ ఉంటుంది. పెరుగులో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీనిని తింటే శరీరంలో బ్లడ్ సుగర్ విలువలు తగ్గుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీనిని తినవచ్చు.

19న ఘనంగా శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం : రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని దిబ్బవీధి కొబ్బరితోటలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఈనెల 19న స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ తెలిపారు. క్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా మంగళవారం ఆలయంలో స్వామివారి తిరు కల్యాణం మరియు చందన మహోత్సవ పోస్టరును ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ సింహాచలం తరువాత అనకాపల్లిలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మళ్ల దాసుడు తాతయ్యలు నిర్మించారని తెలిపారు. ఎంతో పురాతనమైన ఈ దేవాలయం ప్రసిద్ధి చెందిందని చెప్పారు. సింహాచలం ఆలయంలో ఎటువంటి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారో అవన్నీ ఇక్కడ నిత్యం జరుగుతాయని చెప్పారు. ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. మే 10న జరిగే స్వామివారి చందనోత్సవం (నిజరూప దర్శనం) జరుగుతుందని తెలిపారు. సింహాచలంలో స్వామి వారి నిజరూప దర్శనానికి భక్తులు హాజరవ్వడం కష్టతరమని, సింహాచలం వెళ్లలేని భక్తులందరు అనకాపల్లి దేవాలయంలో జరిగే చందనోత్సవం (నిజరూప దర్శనం)లో స్వామివారిని దర్శించి తరించాలని కోరారు. మే 10న తెల్లవారుజామున 2 గంటలకు మేలుకొలుపు, రెండున్నర గంటలకు స్వామి చందనం వలుపు కార్యక్రమం, భక్తులకు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వామి వారి నిజరూప దర్శనం ఉంటుందన్నారు. సాయంత్రం 6:30 గంటలకు పంచామృత అభిషేకాలు మరియు నహస్ర కలశాభిషేకాలు జరుగుతాయన్నారు. అనంతరం స్వామి వారికి తొలి విడత చందనం సమర్పిస్తారని చెప్పారు. భక్తులంతా ఈ కార్యక్రమాలకు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించి తరలివెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్, ఏపీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

భరత్ కుమార్ ముత్యాలనాయుడు లకు ఘన స్వాగతం పలికిన ప్రజలు

80వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు,ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కి అనకాపల్లి 80 వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు.వైసిపిఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, శ్రీ సూకాంబికా అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీ కృష్ణ నేతృత్వంలో వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం ఘనంగా జరిగింది ముందుగా గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరులను, కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి అనంతరం శతకంపట్టు మొదలుకొని విజ్ఞాన సమితి వరకు ప్రచారం లో పాల్గొన్నారు. ప్రచార స్థలానికి చేరుకోగానే మహిళలు,పెద్దలు, స్థానిక నాయకులు బూడి ముత్యాలనాయుడు,భరత్ కు ఘన స్వాగతం పలికారు ప్రచారంలో భాగంగా భరత్ గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు .ఈ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు గడప గడపలో మహిళలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి భరత్ బూడి ముత్యాలనాయుడు కు హారతులు ఇచ్చారు.మార్గ మధ్యలో అవ్వా తాతలను పలకరిస్తూ వారి యోగ క్షేమాలని అడిగి తెలుసుకుని తనను దీవించాలని భరత్ విజ్ఞప్తి చేశారు. విద్యావంతుడైన నన్ను దీవించి ఎమ్మెల్యేగా చేస్తే అనకాపల్లి ని అభివృద్ధి చేస్తానని, ప్రజలందరికి అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కారిస్తానని చెప్పారు.తమంతా మీకు సహకరిస్తాంటూ భరత్ కు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు, మరీ ముఖ్యంగా మహిళలకు చేసినంత మేలు మరే ముఖ్యమంత్రి చేయలేదు అన్నారు.ఎన్నికలలో వైసీపీ విజయం సాధించి, జగన్మోహన్ రెడ్డి ని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు అప్పుడే రాష్ట్రంలో అభివృద్ధి సుస్థిరమవు తుందని ఆయన చెప్పారు. మే 13 న జరగబోయే ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి గా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గా మలసాల భరత్ కుమార్ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు...

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు, పరిశీలకులు బీశెట్టి వెంకట సత్యవతి, ,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి,విల్లూరి శివసూరి, సూర్యనారాయణమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ కేయం నాయుడు, సూకంబికా దేవస్థానం డైరెక్టర్ బుడ్డ నర్సింహా రాజు,డి. నర్సింగరావు, కొణతాల కృష్ణం రాజు, పెంటకోట అప్పలనాయుడు, మద్దాల శివ నాయుడు, రూప్ తేజ , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బుడ్డేడ శివ, భోగలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అళ్ళ నాగేశ్వరావు, ఆలయ డైరెక్టర్ రాము,,జిల్లా ఎస్టీఆర్ వైద్యాలయం డైరెక్టర్ మున్నూరు శ్రీను, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ కాండ్రేగుల యశ్వంత్, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ ,దాడి నారాయణరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు వేగి త్రినాథ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపి లోనికి భారీగా వలసలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైయస్సార్సీపీ పార్టీ చెందిన పూసర్ల సాయి.తెలుగు దేశం - జనసేన , బిజెపి పార్టీల పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగు దేశం మేనిఫెస్టో నచ్చి పార్టీ లో చేరుతున్నట్లు కార్యకర్తలు లు పేర్కొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 84 వ వార్డు మున్సిపల్ పాత 12వ వార్డులో గొల్ల వీధిలో తెలుగుదేశం సీనియర్ నేత బోడి వెంకట్రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచార కార్యక్రమం విస్తృతంగా జరిగింది. బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుడ్డ నాగ జగదీశ్వరరావు 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు నాయకత్వంలో ప్రజలు జీవన ప్రమాణాలు బాగుపడాలంటే పన్నుల భారం లేని పాలన కావాలంటే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి నాయకత్వం వహించే ప్రభుత్వముగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలు కావాలంటే జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు గ్లాస్ గుర్తు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ కు కమలం గుర్తుల పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని అనకాపల్లి అభివృద్ధికి ఓటు వేద్దాం మన జీవన ప్రమాణాలు పెంచుకుందాం. అని ప్రచారంలో నినాదించారు.ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ ,శరణం శ్రీనివాసరావు సిరసపల్లి ఆదిబాబు, మడగల శ్రీనివాసరావు, సారిపల్లి శ్రీనివాసరావు, పిళ్ళా తారకేశ్, ఇల్లపు శ్రీనివాసరావు జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకూ ప్రభుత్వానికి వారధిగా సమాజంలో జర్నలిస్టులు అత్యంత కీలకమైన భూమికను పోషించాల్సి ఉందని ఏఎంపాలెం సీఐ వై.వి.రామకృష్ణ అన్నారు.. మధురవాడలోని మా మీడియా హబ్‌లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంపాలెం సిఐ రామకృష్ణ చేతుల మీదుగా సభ్యులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు సమతూకంగా తమ కథనాలలో సమాజాన్ని మేల్కొలపడంలో బాధ్యత వహించాల్సి ఉందన్నారు. పోర్టు ఎస్టేట్ జర్నలిజం వృత్తిలోకి వచ్చిన వారు నిబద్ధతతో ఉంటూ రాగద్వేషాలకు అతీతంగా కీలకమైన బాధ్యతను నిర్వర్తించాలన్నారు. వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిరంతరం న్యూస్ సేకరణలో ఉండే జర్నలిస్టులు తమఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ తమ కుటుంబ సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. బంగారు అశోక్ కుమార్ అధ్యక్షులుగా ఉన్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వంటి జర్నలిస్టు సంఘాలు ఈ

విషయంలో అండదండగా నిలవడం అభినందనీయం అన్నారు. కొత్త సంవత్సరంలో జర్నలిస్టులూ వారి కుటుంబీకులూ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్ డబ్ల్యుఎ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ సంస్థ అవిర్భావం, సభ్యుల సంక్షేమం కోసం సంస్థ తరఫున చేస్తున్న కార్యకలాపాలను వివరించారు. పాత్రికేయుల కోసం పాత్రికేయులు స్వయంగ నడుపుతున్న ఆదర్శ సంస్థ ఎస్సీఆర్ డబ్ల్యుఎ అన్నారు. నిరంతరం పాత్రికేయుల సంక్షేమం కోసం పరితపించే సంస్థగా వారి యోగ క్షేమాలు, కష్ట సుఖాల్లోనూ పాలుపంచుకుంటూ ఎప్పుడూ వెన్నంటే పాత్రికేయ లతోనే ఉంటున్న సంస్థగా ఆయన చెప్పారు. జర్నలిస్టులకు అండగా, దన్నుగా ఉంటూ సమాజానికి జర్నలిస్టులు ఎంత ముఖ్యమో అంతే ముఖ్య పాత్రను జర్నలిస్టుల తరఫున పహిస్తున్న జర్నలిస్టు సంఘం ఎస్సీఆర్ డబ్ల్యుఎ అన్నారు. . నిత్యం జర్నలిస్టుల సంక్షేమం కోసమే పరితపించే ఎస్సీఆర్డబ్ల్యుఎ భవిష్యత్తులో సొంత భవనం ఏర్పాటు చేసి, జర్నలిస్టుల రిక్రియేషన్కు ఒక శాశ్వత ప్రాంగణం కోసం ప్రయత్నిస్తుందన్నారు. ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. సభ్యులు ఏఎంపాలెం సీఐ రామకృష్ణ, అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ అప్పారావు, సీనియర్ జర్నలిస్టులు విజయ కుమార్,బసనబోయిన ఆనంద్, అద్దంకి సాంబశివరావు,రంగ దామారావు, రామునాయుడు, శ్రీనివాసరావు, సురేష్ చేతుల మీదుగా స్వీట్లు అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ఎస్సీఆర్డబ్ల్యుఎ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గరికిన ఎల్లాజీరావు, జాయింట్ సెక్రెటరీ బాలు పాత్రో,కార్యవర్గ సభ్యులు ఎంపీవి రాజు, నామాల అనేష్ కుమార్,అభిరామ్,పాలిమాటినునీల్ కుమార్, పాట్నూరు గణేష్ కుమార్ ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

కీ.శే. పైడా కౌషిక్ నాటకోత్సవములు - 2024

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కళాభారతి (ఏ.సి) ఆడిటోరియంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వి.ఎమ్.డి.ఎ. , నాటకోత్సవాల అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, గత 19 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న నాటకోత్సవాలు, ఈ నెల 12, 13, 14, 15, 16 తేదీలలో నిర్వహించబడుతున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలనుంచి మొత్తం 40 ఎంట్రీలు వచ్చాయని తెలిపారు. నాటనన్నింటిని ప్రోగ్రాం కమిటీ సభ్యులందరూ అధ్యయనం చేసి 9 నాటికలను ఎంపిక చేశారని, మొదటి నాలుగు రోజులు, రోజుకు రెండు నాటికలు, చివరి రోజు 16 వ తేదీన ఒక నాటిక ప్రదర్శించబడి, ఆ తరువాత వెంటనే సీ ఏం ఆర్ సౌజన్యంతో బహుమతి ప్రదానోత్సవం జరుగునని వివరించారు.

వి.ఎమ్.డి.ఎ. ట్రస్టీ, నాటకోత్సవాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.ఆర్.కె. ప్రసాద్ (రాంబాబు) మాట్లాడుతూ, ప్రదర్శించే ప్రతి నాటికకు రూ. 13,000 పారితోషికం



ఇవ్వటానికి నిర్ణయించారని, ప్రదర్శన రోజు స్థానికేతర నమాజాలములు వారి భోజన ఖర్చులు , లోకల్ కన్వేయన్స్ నిమిత్తం రూ.4000 అందజేయబడుతున్నదని, అదనంగా వసతి ఉచితంగా ఏర్పాటు చేయబడుతున్నదని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఉత్తమ ప్రదర్శనకు రూ.18,000, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.15,000, తృతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.12,000, చతుర్థ ఉత్తమ ప్రదర్శనకు రూ. 10,000 నగదుతో పాటు జ్ఞాపికలు అందజే యబడుతాయని, ఇవిగాక 12 వ్యక్తిగత బహుమతులు ఒక్కొక్కరికి రూ. 1500, జ్ఞాపికలు అందజేయ బడుతాయని, మూడు జ్యూరీ బహుమతులు ఒక్కొక్కరికి రూ.1000 నగదుతో పాటు జ్ఞాపికలు అందజేయబడుతాయని, ప్రోత్సాహక బహుమతులు క్రింద నాటికలలో పాల్గొన్న ప్రతి బాల, నటీ నటులకు రూ. 1000 నగదుతో పాటు జ్ఞాపికలు బహూకరించ బడతాయని, ఈ పోటీలలో ప్రదర్శించిన ప్రతి నాటిక రచయిత, దర్శకుడికి సర్టిఫికెట్ లు అందజేయబడుతాయని తెలియజేశారు.

నాటకోత్సవాల మహారాజపోషకులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, తెలుగునేల మీద ప్రఖ్యాతి గాంచిన ఈ నాటకోత్సవాలకు పోషకులుగా పుండటం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, రాబోయే కాలంలో కూడా ఈ నాటకోత్సవాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఇలాగే కొనసాగిస్తానని చెప్పారు. అన్ని రోజులు నాటక ప్రదర్శనలకు ప్రవేశం ఉచితమని, వచ్చిన ప్రేక్షకులకు ప్రతిరోజు లాటరీ తీసి బహుమతులు ఇవ్వబడుతాయని తెలియజేశారు. నాటకోత్సవాల చీఫ్ కన్వీనర్, నాటకోత్సవాలలో ఏర్పాటుచేస్తున్న మహాప్రాంగణకర్త సుప్రసిద్ధ రంగ స్థల, సినీ నటులు, స్వర్గీయ కుప్పిలి వెంకటేశ్వరరావు రోజువారి ప్రాంగణకర్తల వివరాలు అందజేశారు. చీఫ్ అడ్వైజర్ ఆచార్య బాబివర్ధన్ మాట్లాడుతూ, ఈ నాటకోత్సవాల విజయంలో పాత్రికేయుల పాత్ర చాలా విశిష్టమైనదని, ఈ ఉత్సవాల సమాచారాన్ని రెండు తెలుగు రాష్ట్రంలోని అన్ని పాంతాల వారికి తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాటకోత్సవాల ఎగ్జిక్యూటివ్ కన్వీనర్స్ బొడ్డేటి జగన్రావు, వి. నాంచారయ్యలతో పాటు ఇతర కార్యవర్గసభ్యులు, పాల్గొన్నారు.

ఇంటర్ తర్వాత ..... ఉన్నతమైన 113 కోర్సులు

001. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ 002. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ 003. అర్కిటెక్చర్ ఇంజనీరింగ్ 004. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ 005. అస్ట్రోనమీ అండ్ అస్ట్రోఫిజిక్స్ 006. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ 007. బయో మెడికల్ ఇంజనీరింగ్ 008. బయో టెక్నాలజీ ఇంజనీరింగ్ 009. సెరామిక్స్ ఇంజనీరింగ్ 010. కెమికల్ ఇంజనీరింగ్ 011. సివిల్ ఇంజనీరింగ్ 012. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ 013. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 014. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 015. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ 016. ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ 017. ఇంస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ 018. మ్యూస్యుఫ్యాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 019. మైనర్ ఇంజనీరింగ్ 020. మెకానికల్ ఇంజనీరింగ్ 021. మెడికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 022. మెటాలర్జీ 023. మెటరాలజీ 024. మైనింగ్ ఇంజనీరింగ్ 025. నావల్ అర్కిటెక్చర్ ఇంజనీరింగ్ 026. ఫిజికల్ సైన్సెస్ 027. పాలీమర్ ఇంజనీరింగ్ 028. రోబోటిక్స్ 029. టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ 030. అగ్రికల్చర్ సైన్స్ 031. బయోలాజికల్ సైన్స్ 032. బయోటెక్నాలజీ 033. కంప్యూటర్ అప్లికేషన్స్ 034. కంప్యూటర్ సైన్స్ 035. సైబర్ సెక్యూరిటీ 036. ఎర్త్ సైన్స్ / జాగ్రఫీ 037. ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ 038. ఫిషరీస్ 039. ప్లాంకల్చర్/హార్టికల్చర్ 040. ఫుడ్ టెక్నాలజీ 041. ఫారెస్ట్రీ 042. ఓషియనోగ్రఫీ 043. స్టాటిస్టికల్ సైన్స్ 044. వెటర్నరీ సైన్సెస్ 045. వైల్డ్ లైఫ్ బయాలజీ 046. జువాలజీ 047. ఆయుర్వేద బీఏఎంఎస్ 048. డెంటల్ బీడీఎస్ 049. హోమియోపతి 050. న్యాచురోపతి 051. ఫార్మసీ 052. సిద్ధ 053. యునానీ 054. అంత్రోపాలజీ 055. ఆర్కియాలజీ 056. ఆర్ట్ రిస్టోరేషన్ 057. క్యూరేషన్ 058. ఎడ్యుకేషనల్/వోకేషనల్ స్కూల్ కౌన్సిలర్ 059. మానుస్క్రిప్ట్స్ అండ్ స్క్రిప్ట్స్ రిస్టోరేషన్ 060. మ్యూసియాలజీ 061. ఫిజియోథెరపీ 062. రిహ్యాబిలిటేషన్ సైకాలజీ 063. రిహ్యాబిలిటేషన్ థెరపీ 064. సోషల్ వర్క్ 065. స్పెషల్ ఎడ్యుకేటర్ 066. స్పీచ్ లాంగ్వేజ్ అండ్ హియరింగ్ 067. లా 068. అడ్వర్టైజింగ్ 069. జర్నలిజం 070. మాస్ కమ్యూనికేషన్ 071. పబ్లిక్ రిలేషన్స్ 072. ఆర్ట్ డైరెక్షన్ 073. కొరియోగ్రఫీ 074. డైరెక్షన్ 075. ఫిల్మ్/డ్రామా ప్రొడక్షన్ 076. ఫైన్ ఆర్ట్స్ 077. పర్ఫామింగ్ ఆర్ట్స్ 078. వోకల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ 079. యానిమేషన్ 080. సినిమాటోగ్రఫీ 081. కమ్యూనికేషన్ డిజైన్ 082. డిజైన్ 083. గ్రాఫిక్ డిజైనింగ్ 084. ఫోటోగ్రఫీ 085. యాక్సెరియల్ సైన్సెస్ 086. బ్యాంక్ మేనేజ్‌మెంట్ 087. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ 088. బిజినెస్ మేనేజ్‌మెంట్ 089. కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంట్స్ 090. చార్టర్డ్ అకౌంటెన్సీ 091. చార్టర్డ్ ఫైనాన్షియల్ అనాలిసిస్ 092. ఈవెంట్ మేనేజ్‌మెంట్ 093. హాస్పిటల్ మేనేజ్‌మెంట్ 094. హోటల్ మేనేజ్‌మెంట్ 095. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 096. ఇన్స్యూరెన్స్ 097. లాజిస్టిక్స్ అండ్ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ 098. మేనేజ్‌మెంట్ 099. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ 100. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ 101. కార్పొరేట్ ఇంటెలిజెన్స్ 102. డిటెక్టీవ్ 103. ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషియన్ 104. ఫారిన్ లాంగ్వేజెస్ 105. హోమ్ సైన్స్ 106. ఇంటీరియర్ డిజైనింగ్ 107. లిబరల్ స్టడీస్ 108. లైబ్రరీ సైన్సెస్ 109. మాంటెస్సరీ టీచింగ్ 110. న్యూట్రిషియన్ అండ్ డైటెటిక్స్ 111. ఫిజికల్ ఎడ్యుకేషన్ 112. స్పోర్ట్స్ అండ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ 113. టూరిజం అండ్ ట్రావెల్.

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం రూపొందించిన బుక్ లెట్ లో సీ.బీ.ఎస్.ఈ(CBSE) ప్రధానంగా వివరించిన 113 కోర్సులు ఇవి.

ఇవే కాకుండా అనేక రంగాల్లో అనేక కోర్సులు ఉన్నాయి.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి మురళీకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు.ఈ క్రోధి నామ సంవత్సరం మనందరి జీవితాలలో కొత్త కాంతులు వెల్లివిరియాలని, నిత్య వసంతాలు పూయాలని, అందరి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ఎస్పీ మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది పర్వదినాన నూకాంబిక ఆలయానికి భక్తుల తాకిడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అనకాపల్లి చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు

ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ చర్యలు తీసుకున్నారు ఆలయం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

విజయచంద్ర ప్రచార హోరు....

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం లో జోరుగా పార్వతీపురం నియోజకవర్గ ఎస్సీఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పార్వతీపురం పట్టణం 2వ,28వ వార్డులో బాబు మ్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ బార్నాల సీతారాం, సీరిపరుపు భాస్కరరావు ఆధ్వర్యంలో పర్యటన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఎస్సీఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర రాక ఘన స్వాగతం పలికిన టీడీపీ - జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు,ప్రజానీకం.ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు ఆడిగి తెలుసుకుంటూ చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న, విజయ చంద్ర ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు , మహిళలు యువత టీడీపీ ,జనసేన ,బిజెపి అనుబంధ విభాగాల నేతలు, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి దొన్నత్యాన్ని పిల్లలకు తెలపండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంటకోట కన్వెన్షన్ హాల్లో వైభవంగా ఉగాది ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పాల్గొని అనకాపల్లి ప్రాంతాన్ని చెందిన పలువురు డాక్టర్లను ఆయన ఘనంగా సత్కరించారు. కొణతాల రామకృష్ణను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ. తెలుగు తొలి పండగ ఉగాది ఉత్సవాలు బెస్ట్ ఫ్రెండ్స్ అధ్వర్యంలో జరగడం చాలా సంతోషంగా ఉందాలి అని తెలియజేశారు. తెలుగు సంస్కృతి మనకే కాకుండా మన పిల్లలు కూడా అలవాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమూ, గౌరవ అధ్యక్షులు నర్సింగరావు, చైర్మన్ పిఎస్అప్పారావ్ ,అధ్యక్షులు బిఎస్ఎంకె జోగి నాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భర్రికాన శ్రీనివాసరావు, క్లబ్ డైరెక్టర్లు ఆడారి ప్రేమ్ కుమార్ ,పీలా రామకృష్ణ ,కర్రి మల్లేశ్వరరావు K. జగ్గారావు, రామకృష్ణ, బుద్ధరాజు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రాష్ట్రాల్లో పోటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేస్తాము అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్ల మూరి కృష్ణ స్వరూప్ పేర్కొన్నారు. ఆయన డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సంపద గుజరాతీ మార్వాడి చేతుల్లో బంది అయ్యింది అన్నారు. అయినా వైసీపీ, టిడీపీ, జన సేన తదితర పార్టీలు నోరెత్తడం లేదు. మనువాద పార్టీలు, ప్రభుత్వాలు నుంచి రాజ్యాంగం రక్షించుకుందాం అని పిలుపు ఇచ్చారు. ఐదు రాష్ట్రాల్లో పోటీ చేస్తున్నాం. ఉత్తర ప్రదేశ్ వారణాసి లో ప్రధాని మీద పోటీ చేస్తున్నాం. ఏ పి లో 175 అసెంబ్లీ, 25 ఎం పి స్థానాలకు పోటీ చేస్తున్నాం అన్నారు. ఏ పి లో రెండు శాతం వున్న సామాజిక వర్గాలే రాజ్యాధికారం చలాయిస్తున్నాయి. బడుగు, బలహీన వర్గాలన్ని ఏకం కావాలి అన్నారు. ముఖ్య మంత్రి జగన్ పాలనలో నవరత్నాలు పేరిట ప్రజలకు భిక్ష వేస్తున్నారు. దళిత పథకాలు 18 రద్దు చేయడం అన్యాయం. చంద్ర బాబు నాయుడు హయాంలో కూడా దోపిడీ సాగింది అన్నారు. మేని ఫెస్టో స్టేలో 23 అంశాలు పొందుపర్చడం జరిగింది అన్నారు. దళిత బహుజన వ్యక్తి ఏ. పీ. రాష్ట్రానికి సి ఎం కావాలి అన్న ధ్యేయం తో ముందుకు వెళతాం అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తాం అన్నారు. అనంతరం ఆయన పార్టీ మేని ఫెస్టో విడుదల చేశారు.

మీడియా సమావేశంలో డిఎస్పి జిల్లా అధ్యక్షుడు రమేష్, గాజువాక అభ్యర్థి రాయపాటి , వెస్ట్ అభ్యర్థి కోనా శంకర్ రావు, పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు - జోగారావు కే మన మద్దతు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): :పార్వతీపురం పురపాలక సంఘం, 2 & 22వ వార్డులలో స్థానిక శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారథ్యంలో చేపట్టిన నేటి ఎన్నికల ప్రచార కార్యక్రమం వార్డు మొత్తం తిరిగి ప్రజలందరికీ కలుసుకొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయమని అభ్యర్థిస్తూ వారి వద్ద నుంచి ఆశీర్వాదాలు స్వీకరిస్తూ ఘనంగా ముగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, గృహసారథులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తుమ్మపాల శ్రీ గౌరీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గత నెల మూడో తేదీననిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ఫలితాలో విజయం సాధించిన విజేతలకు ఉగాది రోజున బహుమతి ప్రధానం చేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో దిబ్బ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన పి దేదీప్య, కొప్పాక ఉన్నత పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ ద్వితీయ బహుమతిని, సీతా నగరం పాఠశాలకు చెందిన జాహ్నవి తృతీయ బహుమతి గెలుపొందారు. అనకాపల్లి జిల్లా విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ రవి బాబు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఏ నారాయణమూర్తి గౌరవాధ్యక్షులు ఆళ్ల గోవిందరావు బుచ్చయ్య పేట మండల విద్యాశాఖ అధికారి బి సంఘ సభ్యులు విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ పద్ధతుల్లో అంగరంగ వైభవంగా ఉగాది సంబరాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు సాంప్రదాయ పద్ధతుల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది సందర్భంగా ముగ్గుల పోటీ, తెలుగు పద్యాల పఠనం, నామ సంకీర్తన కార్యక్రమాలను తెలుగుతనం ఉట్టిపడేలా, సాంప్రదాయకంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ్, మాజీ ఉడా చైర్మన్ రవి గారు పాల్గొని, పోటీలలో పాల్గొన్న విద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సవ్ .రవి గారు మాట్లాడుతూ సాంప్రదాయ దుస్తులను ధరించి, తెలుగు ఆచార వ్యవహారాలు పాటిస్తూ, పోటీలలో చక్కగా పాల్గొని, ఉగాది పండుగకు చక్కటి నిర్వచనం చెప్పిన వివేకానంద సంస్థ వారిని, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ రోజుల్లో విద్యార్థులు తెలుగు పద్యాలు చదవడం, భక్తి శ్రద్ధలతో నామ సంకీర్తనలు చేయడం చాలా అరుదని, మన వివేకానంద సంస్థ అధ్యక్షులు చాలా చక్కగా ఈ కార్యక్రమం నిర్వహించారని, విద్యార్థులు చాలా చక్కగా ఆచార, వ్యవహారాలు సాంప్రదాయ పద్ధతులు పాటించి, చాలా మంచి కార్యక్రమం నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు సుజాత, రత్న, రాణి, అచ్యుత, సావిత్రి, కనకమహాలక్ష్మి , వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ కోసం ఇవిఎంల కేటాయింపు

విజయనగరం: ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కోసం ఇవిఎంల కేటాయింపు జరిగింది. స్థానిక ఇవిఎం గోదాముల్లో ఈ కార్యక్రమాన్ని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నిర్వహించారు. ఒక్కో నియోజకవర్గానికి పది ఇవిఎం మిషన్లను అందించనున్నారు. వీటిలో ఐదు ఇవిఎంలను అసెంబ్లీ ఎన్నికలకు, మరో ఐదు మిషన్లను పార్లమెంటు ఎన్నికలకు శిక్షణ కోసం వినియోగిస్తారు. వీటి ద్వారా ఎన్నికల అధికారులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్డి అనిత, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, ఇవిఎంల నోడల్ అధికారి బి.ఉమాశంకర్, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, నెల్లిమర్ల తాశిల్దార్ రమారాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రాల రామారావు, నర్సింహరావు, లెంక అప్పలనాయుడు, తాలాడ నన్నిబాబు, కె.పద్మనాభం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమంలో ఉండే వృద్ధులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉగాది సందర్భంగా ఆశ్రమంలో ఉండే వృద్ధులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వివేకానంద సంస్థ కి విచ్చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారు ముందుగా వివేకానంద మహిళా సభ్యులు హారతితో ఆహ్వానించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా ఆశ్రమం ఉండే గోమాతలకు, ఎమ్మెల్యే గారి చేతుల మీద అరటి పళ్ళు తినిపించిన అనంతరం ఆశ్రమంలో ఉండే వృద్ధులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులని ఎమ్మెల్యే గారి అభినందించారు.

అనకాపల్లి ఓటర్ లిస్ట్ లో బోగస్ ఓట్లను తొలగించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గ ఓటర్ లిస్టులో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఎన్నికల కమిషన్ను కోరారు. బుధవారం జనసేన కార్యాలయంలో బోగస్ ఓట్లపై ఉమ్మడి అభ్యర్థి రామకృష్ణ మీడియాతో మాట్లాడా రు. ఇంత పెద్ద దేశంలో ఎలక్షన్ ప్రక్రియ సజావుగా జరగాలని.ఎలక్షన్స్ సజావుగా జరగాలంటే ముందుగా ఓటర్ లిస్ట్ సక్రమంగా ఉండవలసిన అవసరం ఉంది అన్నారు. గత 35 సంవత్సరాలగా ఎలక్షన్స్ చూసాము ఎప్పుడూ ఇలాంటి ఓటర్ లిస్ట్ చూడలేదని అన్నారు. ఇప్పుడున్న ఓటర్ లిస్ట్ మాస్తేఅయోమయానికి గురికావాల్సి వస్తుందని అన్నారు.

గతంలో ఆంధ్ర రాష్ట్రంలో తిరుపతి బై ఎలక్షన్ లో సుమారు 35,000 బోగస్ ఓట్ల కార్డులను డౌన్లోడ్ చేసుకొని ఆ ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపొందడం జరిగింది. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పుడు వరకు సుమారు 18 వేల బోగస్ ఓట్లు తొలగించడం జరిగిందన్నారు.ఇది పొరపాటున జరిగి ఉంటే తప్పు కాదని కానీ అధికార పార్టీ ఉద్దేశపూర్వంగానే చేస్తుందన్న అనుమానం మాకు ఉంది అని అన్నారు.ఇంకా అనకాపల్లిలో ఒకే డోర్ నెంబర్ పై200 నుంచి 300 వరకు బోగస్ ఓట్లు ఉన్నాయని తక్షణమే ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టి ఇలాంటి వాటిని తొలగించవలసిన అవసరం ఉందని రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ , తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బుద్ధ నాగ జగదీశ్వరరావు , మల్ల సురేంద్ర , పాన్నగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆహారంలో మిల్లెట్స్ ని భాగం చేసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మనం తీసుకునే ఆహారంలో మిల్లెట్స్ ని భాగం చేసుకోవాలని విశాఖకు చెందిన ప్రముఖ చిత్రకారుడు మొకా విజయకుమార్ కోరారు. గత ఏడాది కాలంగా ఆయన మిల్లెట్స్ ను ఉపయోగించి విభిన్న సందర్భాలను పురస్కరించుకొని వందలాది చిత్రాలను తీర్చిదిద్దారు. దీంట్లో భాగంగా ఈరోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన ముస్లింలు పవిత్రంగా భావించే మక్కా మసీద్ రూపాన్ని కేవలం చిరుధాన్యాలను ఉపయోగించి ఎంతో చక్కగా తీర్చిదిద్దారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు ఈ చిత్రంతో ఆయన అందజేశారు. అనేక పోషకాలను కలిగి ఉన్న మిల్లెట్స్ ను భుజించడం వలన మానవులు ఆరోగ్యవంతంగా దృఢంగా జీవితం సాగించగలరని దీని గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం జరపడానికి వీలుగా తాను మిల్లెట్స్ తో విభిన్న కళారూపాలను తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

సినిమా హాల్ జంక్షన్ వెల్డింగ్ షాప్ వద్ద మజ్జిగ చలివేంద్రం

పరవాడ, (విశాఖ సమాచామ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ శ్రీ సైడిమాంబ వెల్డింగ్ వర్క్ షాప్ వద్ద బుధవారం మజ్జిగ చలివేంద్ర0 ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి వెల్డింగ్ షాప్ నాయుడు,ఆటో స్పేర్స్ బొద్దపు అయ్యబాబు, ఆదారి జానీ రాంబాబు, బ్యాటరీ షాపు కనకం, హార్డ్వేర్ షాప్ రమేష్ , వద్దాది ఎలక్ట్రికల్ షాపు, వైండింగ్ షాపు రవి, వెల్డర్ గణేష్ వీరందరి ఆర్థిక సహాయం మరియు పూర్ణిమ పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు మజ్జిగ అందజేశారు.

జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాసరి గడ్డ రోడ్‌లో గల హిమశేఖర్ విద్యాసంస్థల అధినేత కొణతాల జనార్ధన్‌ను తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మర్యాదపూర్వకంగా జనార్ధన్‌ను ఆయన స్వగృహంలో కలిశారు. ఈ కలయికలో జనార్ధన్ రామకృష్ణతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు బట్టి రాజకీయాలకు పవన్ కళ్యాణ్ ఆశయాలు మీలాంటి నాయకులు చాలా అవసరమని ఖచ్చితంగా మీ గెలుపుకు మా సహాయ సహకార ఎల్లపుడూ వుంటాయని తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే,
వాల్తేరు డివిజన్ పరిధిలో ఖాళీగా వున్న పోస్టులు
eT-SrDME-WAT-274-2024
పని పేరు: కోచింగ్ డిపో / విశాఖపట్నం యొక్క అన్ని LHB కోచ్‌లలో FIBA డిస్పెన్సర్ ముందు BP లైను నందు అదనపు బర్త్ కన్స్ట్రక్ట్ చేస్తాము.
సమానాలు పని విలువలు: ₹ 30,16,474.36.
బయానా: ₹ 60,300.00. పని పూర్తి చేయడం కాలం: 12 (పన్నెండు) నెలలు.
టెండరు మూల్యాంపు తేదీ మరియు సమయము: 29.04.2024కు 1500 గంటలు.
ఇందులు సంబంధించిన మార్గదర్శకాలు అర్హత ఇ-టెండర్లను ఏమరుదించిన ప్రాప్తి / కొరకుగాని / స్పష్టీకరణ కొరకుగాను తమ సంస్థ లిమిటెడ్ టెండర్ పైన, దరఖాస్తులో అందుబాటు ఏమరుస్థితిని బంగీకరించడమైన. అట్టి అన్ని మార్పులతో అర్హత పొందుటకు కాబడినా వారికి/అందచేయడమైనవి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్‌లో దాంతు www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.
మారిన పిడ్డలేదు టెండరుకాలము ఈ టెండరుకు సంబంధించి ఏమైన మార్పులు/సవరణలు కొరకు టెండరు మూల్యాంపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరోసారి చూచుకోవడమనేదిగా సంబోధించుకున్నవిది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (మెకానికల్) వాల్తేరు
PR-12/P24-25

డ్రిల్ కోసం డ్రగ్స్ వినియోగం- ఓవర్ డోస్ కావడంతో యువతి మృతి

లఖ్‌నవూ: డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా 18 ఏళ్ల యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన లఖ్‌నవూలోని తివారీ గంజ్ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసే ఓ యువతి(18) ఏప్రిల్ 3న లఖ్‌నవూలోని తన ఇంటికి వెళ్లింది. అనంతరం ఏప్రిల్ 7న ఆమె బెంగళూరుకు తిరుగు ప్రయాణమైన సమయంలో తన స్నేహితుడు వివేక్ మౌర్యను కలిసింది. వారు ఓ ఖాళీ ప్లాట్‌కు వెళ్లారు. డ్రగ్స్ తీసుకుంటే డ్రిల్ వస్తుందని వివేక్ ఆ యువతికి ఓ సిరంజిని ఇంజెక్ట్ చేశాడు. డ్రగ్స్ మోతాదు ఎక్కువ కావడంతో కొంతసేపటికి ఆమె అపస్మారక స్థితిలోకి చేరుకుంది. దీంతో భయపడిన యువకుడు తానూ మత్తులో ఉండడంతో పోలీసులకు ఫోన్ చేసి సహాయం కోరాడు. వారు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ యువతి మృతి చెందినట్లుగా వైద్యులు ప్రకటించారు.

ఈ విషయం తెలియగానే యువకుడు భయాందోళనకు గురై ఆసుపత్రి నుంచి పారిపోగా పోలీసులు అతడిని ఇందిరా కెనాల్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించారు. విచారణలో గతంలో లఖ్‌నవూలోని న్యూ హైదరాబాద్ ప్రాంతంలోని వివేక్ ఇంట్లో ఆ యువతి కుటుంబం అద్దెకు ఉండేదని పోలీసులు గుర్తించారు. వివేక్ డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడని, ఆమెను కూడా మాదకద్రవ్యాలు తీసుకునేలా ప్రోత్సహించేవాడన్నారు.

యువకుడు ఉద్దేశపూర్వకంగా తమ కుమార్తెను హత్య చేసి ఉండవచ్చని యువతి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా నిందితుడు తన స్నేహితురాలే తనకు ఫోన్ చేసి డ్రగ్స్ తీసుకుందామని అడిగిందని తెలిపాడు. దాంతో తాను ఆమెను తివారీగంజ్‌లోని మరో స్నేహితుడి ఖాళీ ప్లాట్‌కి తీసుకెళ్లానన్నాడు. డ్రిల్ కోసం ఎక్కువ మోతాదు ఉన్న డ్రగ్‌ను మొదట తాను వేసుకుని, ఆ తర్వాత ఆ యువతికి ఇంజెక్ట్ చేశానన్నాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

డైట్ ఐ ఈ (ఐ) స్టూడెంట్ చాప్టర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల నందు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు "లేటెస్ట్ స్కిచారియోస్ ఇన్ సివిల్ వాటర్ రిసోర్సెస్ & ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్" పై గెస్ట్ లెక్చర్ జరిగినది. ఈ కార్యక్రమం డైట్ ఐఈ (ఐ) స్టూడెంట్ చాప్టర్ మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి డాక్టర్ వి ఆర్ శంకర్ చీల వ్యక్తిగా వ్యవహరించారు. డాక్టర్ వి ఆర్ శంకర్ చీల మాట్లాడుతూ విద్యార్థులకు సివిల్ ఇంజనీర్‌గా ప్రతి విద్యార్థి తమకు అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్లాస్ రూమ్ లెర్నింగ్ కు బదులుగా సివిల్ ఇంజనీరింగ్‌ను ప్రకృతి నుంచి నేర్చుకోవాలని, మీ ఆశయాలను చేరుకునే వరకు మీ ఆలోచన విధానం లో మార్పులు ఉండకూడదు అని, ప్లాట్ ఫారం గురించి గాని వైఫల్యం గురుంచి గాని ఆలోచించకుండా ఉండాలని సూచించారు. మన పట్టుదల మాత్రమే మన విజయపథంమైన ప్రాజెక్ట్ యొక్క మొదటి ఫలితం అని తెలిపారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా ప్రయత్నించాలని తెలియజేశారు తద్వారా విద్యార్థులకు సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ గెస్ట్ లెక్చర్ దోహదపడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎ దేవి ప్రసాద్ మాట్లాడుతూ మాడ్ ఫ్లో, హైడ్రెస్ మరియు సాడ్ వంటి లేటెస్ట్ సివిల్ ఇంజనీరింగ్ టూల్స్‌ని మనం మరింత ఆధునికంగా పొందడంలో మనల్ని మనం ఏవిధంగ సన్నద్ధం చేసుకుంటాం అనే దాన్నిబట్టి విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందని, దానికి అనుగుణంగా విద్యా విధానాలను అవలంభించాలని దీని ద్వారా విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ గెస్ట్ లెక్చర్ ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, రీసెర్చ్ మరియు ఉపాధి అవకాశాలు అందుకోవడానికి అవసరమైన అవగాహన అందించినట్లు డైట్ ఐ ఈ (ఐ) స్టూడెంట్ చాప్టర్ కన్వీనర్ హేమంత్ కుమార్ తెలియజేశారు. ఆనంతరం డాక్టర్ వి ఆర్ శంకర్ చీల ని కళాశాల ప్రిన్సిపాల్ సివిల్ విభాగాధిపతి మరియు సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు జ్ఞాపిక అందించి సాలువాతో సన్మానించారు.

చేసిన అభివృద్ధి చెప్పే ఓట్లు అడుగుతాం-ఎమ్మెల్యే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో బండితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిననంతరం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు(కన్నబాబు) ఎన్నికల ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తలుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రచారంలో ముఖ్య అతిథులుగా జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథంలు పాల్గొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి చేసిన అభివృద్ధి, వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆయనకు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఎన్నికల ప్రచారానికి ముందుగానే,ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు కూడా అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ 5 సంవత్సరాల తమ వైసీపీ పాలనలో నియోజకవర్గములో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పు మాత్రమే ధైర్యంగా ఓటు అడుగుతానన్నారు. వైసీపీ పాలనలో అటు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ అత్యంత కీలకంగా పనిచేసాయన్నారు. వాలంటీర్లపై ఎలక్షన్ కమిషన్‌కి ఫిర్యాదు చేయడంతో వృద్ధులకు పెన్షన్ పంపిణీ విషయంలో ఇబ్బంది ఎదురవుతున్నాదన్నారు.అదే విధంగా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ వైసిపి అని, ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.బయట నుంచి వచ్చిన వారికి ఓటు వేసేటంత అమాయకులు తన నియోజకవర్గ ప్రజలు కాదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజి డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోడెవు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి,

యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమా కుమారి, వైస్ ఎంపీపీ రాజాన శేషు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డపు యర్రయ్యదొర, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, సీనియర్ వైసీపీ నాయకులు రాజాబాబు, ప్రతాప్ బాబు, నాలుగు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిజ్రాల ఆధ్వర్యంలో కొత్త అమావాస్య వేడుకలు

శేషుకొండ కాలనీలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

యలమంచిలి, (విశాఖ సమావారమ్): కొత్త అమావాస్య, ఉగాది వేడుకలను హిందువులు ప్రతీ ఒక్కరు చేసుకోవడం సర్వ సాధారణం. కానీ యలమంచిలి శేషుకొండ కాలనీలో ఈ కొత్త అమావాస్య, ఉగాది వేడుకలు మాత్రం సాధారణ భక్తులకు తామేమీ తీసిపోము అన్నట్లుగా ఒక విధంగా చెప్పాలంటే అంతకన్నా ఎక్కువగానే ఆ కాలనీలో నివాసముంటూ ఆ నివాసంలోనే ఎంతో దేదీప్యమానంగా విరాజిల్లేలా నూకాలమ్మ తల్లి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆ విగ్రహానికి తమకు తోచిన విధంగా ఒక ఆలయాన్ని కూడా నిర్మించారు. అక్కడ చాలా గుమ్మత్తైన విషయం ఏమిటంటే సాధారణంగా హిజ్రాలు అనేసరికి మహిళలు, పిల్లలు, కొంతమంది మగవాళ్ళు కూడా భయపడి వారి దరిదాపుల్లోకి కూడా వెళ్లరు. కానీ యలమంచిలిలో మటుకు అందుకు భిన్నమైన సంస్కృతి కనిపిస్తుంది. అదే కాలనీలో నివాసముంటున్న సాధారణ ప్రజానీకం సైతం వారితో మమేకమై అమ్మవారి ఘటాలు ఎత్తుకోవడంలో పోటీ కూడా పడ్డారు. సోమవారం కొత్త అమావాస్య పర్వదినాన అమ్మవారి జాతర వేడుకలు హిజ్రాల పెద్ద భారతమ్మ, అధ్యక్షురాలు శ్రావణితో పాటుగా ఆ కాలనీ వాసులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘటాలను ఏర్పాటు చేసి వాటిని తీన్మార్ డప్పులతో కాలనీ అంతటా ఊరేగించారు.ఈ ఊరేగింపులో తాటిపెద్దూ డప్పులు, నృత్యాలు చేస్తూ కోలాహలం చేశారు. అలాగే మంగళవారం నాడు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేషుకొండ కాలనీతో పాటుగా, చుట్టుప్రక్కల కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

మజ్జిగ

మజ్జిగకి సంస్కృతంలో మూడు పేర్లున్నాయి.

1. తక్రం 2. మథితం 3. ఉదశ్విత్తు.

తక్రం: నాలుగోవంతు మాత్రం నీరుపోసి తయారు చేసేది తక్రం.

మథితం: అసలే నీరు పోయకుండా చిలికినది మథితం ఇది రుచిగా ఉంటుంది, కానీ ఆరోగ్యానికి అంత ప్రశస్తం కాదు.

ఉదశ్విత్తు: సగం నీళ్లు పోసి తయారుచేసేది ఉదశ్విత్తు.

ఈ మూడింటిలోకి తక్రం ఆరోగ్యానికి చాలా ప్రశస్తం.

మజ్జిగ - మహా పానీయం

మజ్జిగ తాగేవాడికి ఏ వ్యాధులూ కలగవనీ, వచ్చిన వ్యాధులు తగ్గి, తిరిగి తలెత్తకుండా ఉంటాయనీ, విషదోషాలు, దుర్బలత్వం, చర్మరోగాలు, దీర్ఘకాలిక వ్యాధులు, కొవ్వు, అమిత వేడి తగ్గిపోతాయనీ, శరీరానికి మంచి వర్చస్సు కలుగుతుందనీ, యోగ రత్నాకరంలో ఉన్నది.

దేవలోకంలో దేవతల కోసం అమృతాన్నీ, ఇక్కడ మానవుల కోసం మజ్జగనీ భగవంతుడు సృష్టించాడట.

వేసవి కాలంలో మనం మజ్జగ ఎక్కువగా తీసుకోవాలి.

తోడుపెట్టినందు వలన పాలలో ఉండే పోషక విలువలన్నీ మజ్జగలోనూ పదిలంగా ఉండటంతో పాటు, అడసంగా లాక్టో బాసిల్లై అనే మంచి బాక్టీరియా మనకు దొరుకుతుంది.

పాలలో ఈ ఉపయోగకారక బాక్టీరియా ఉండదు.

ప్రేజ్జలో పెడితే మజ్జగలోని ఈ బాక్టీరియా నిరర్థకం అవుతుంది,

అందుకని అతి చల్లని మజ్జగ తాగకూడదు.

చిలికినందువలన మజ్జగకు తేలికగా అరిగే గుణం వస్తుంది అందుకని పెరుగుకన్నా మజ్జగ మంచిది.

వయసు పెరుగు కున్నకొద్దీ మజ్జగ ఎక్కువ తీసుకోవాలి.

వేసవి కోసం ప్రత్యేకం కూర్చిన పానీయం

ఒక గ్లాసు పాలు తీసుకొని, కాచి చల్లార్చి అందులో రెండుగ్లాసుల పుల్లని మజ్జగ కలపండి ఈ పానీయాన్ని కూర్చిక అంటారు.

ఇందులో పంచదార, ఉప్పు బదులుగా ఈ క్రింది వాటిని కలపండి.

దనియాలు, జిలకర, శొంఠి ఈ మూడింటినీ 100 గ్రాముల చొప్పున దేనికదే మెత్తగా దంచి, మూడింటినీ కలిపి తగినంత ఉప్పు కూడా చేర్చి, దాన్ని ఒక సీసాలో భద్రపరచుకోండి.

కూర్చికను తాగినప్పుడల్లా, అందులో ఈ మిశ్రమాన్ని ఒక చెంచా మోతాదులో కలిపి తాగండి, వడదెబ్బ కొట్టదు, పేగులకు బలాన్నిస్తుంది, జీర్ణకోశ వ్యాధులన్నింటికీ ఇది మేలు చేస్తుంది, వేసవిలో కలిగే జలుబును నివారిస్తుంది, వడదెబ్బ కొట్టిన రసాల పానీయం ఇది.

ఇది దప్పికన పొగొట్టి వడదెబ్బ తగలకుండా చేస్తుంది కాబట్టి, ఎండలో తిరిగి తిరిగి ఇంటికి వచ్చిన వారికి ఇచ్చే పానీయం ఇది.

ఎండలోకి వెళ్లబోయే ముందు మజ్జగను ఇలా కూడా తయారు చేసుకొని తాగండి.

చక్కగా చిలికిన మజ్జగ ఒక గ్లాసు నిండా తీసుకోండి.

అందులో ఒక నిమ్మకాయ రసం,

తగినంత ఉప్పు (సైంధవ లవణం),

పంచదార, చిటికెడంత తినేసోడా ఉప్పు కలిపి తాగి అప్పుడు ఇంట్లోంచి బయటకు వెళ్లండి వడదెబ్బ కొట్టకుండా ఉంటుంది.

మరీ ఎక్కువ ఎండ తగిలిందనుకొంటే తిరిగి వచ్చిన తరువాత ఇంకోసారి త్రాగండి.

ఎండలో ప్రయాణాలు చేయవలసి వస్తే, ఒక సీసా నిండా దీన్ని తయారు చేసుకొని వెంట తీసుకెళ్లండి.

మాటి మాటికీ తాగుతూ ఉంటే వడదెబ్బ కొట్టదు.

Sugar Free
Fitearly
నడిచయస్సులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయాప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తరతర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

విశాఖ ఆదపడుచుగా పుట్టింటి సేవ చేసుకుంటా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ క్రోధి నామ ఉగాది సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గ కాపు ఆత్మీయుల అభినందన సభ బిర్లా జంక్షన్ వద్ద గల బొత్స కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జరిగింది. పలు రంగాల్లో ప్రతిభ చూపిన నేతలకు విశాఖ వైసిపి ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి చేతుల మీదుగా ఉగాది పురస్కారాలు అందజేశారు.

వైసీపీ విశాఖ ఎం పి అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ, విశాఖ ఆడపడుచుగా పుట్టింటి సేవ చేసుకునే అవకాశం కల్పించాలి అని కోరారు. కాపుల సంక్షేమం కోసం బొత్స సత్యనారాయణ ఎంతగానో కృషి చేస్తున్నారు అన్నారు. కాపులంతా ఐక మత్యంగా వుండి సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకోవాలి అని కోరారు. ఉత్తర నియోజక వర్గంలో కే కే రాజుకు ప్రజాధరణ మెండుగా ఉందని అన్నారు. కాపు నేస్తం పథకంతో కాపులకు ఎంతగానో మేలు చేస్తుంది అన్నారు.

నవరత్నాలు కొనసాగాలి అంటే రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ గెలవాల్సిన అవసరం ఎంతయినా ఉంది అన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని వస్తున్నందున సర్థముఖాభివృద్ధి చెందుతుంది అన్నారు. ఆసియాలో అభివృద్ధి పరంగా విశాఖ రెండో స్థానంలో నిలిచింది అన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన ఝాన్సి లక్ష్మి ఎం పి గా గెలవాల్సిన అవసరం ఎంతయినా ఉంది అన్నారు. ఉత్తరంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశాం అన్నారు. రూ 1450 కోట్లు పెట్టుబడులతో రెండు భారీ మాల్స్ పనులు జరుగుతున్నాయి అన్నారు. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్ర వెనుకబడి పోయింది అన్నారు. వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డిల హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందింది అన్నారు. కాపుల సంక్షేమము కోసం కృషి చేస్తాము అన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ, వైసిపి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలి అని కోరారు.

రవీంద్ర నాథ్ ఠాగూర్ మాట్లాడుతూ, ఉత్తర నియోజక వర్గంలో కాపులు అధిక సంఖ్యలో కాపు ప్రజలు ఉన్నారని తెలిపారు. విశాఖ ఎంపిగా వైసిపి నుంచి బొత్స ఝాన్సీ లక్ష్మి పోటీ చేస్తున్నారు అని తెలిపారు. ఎంపిగా ఝాన్సి లక్ష్మి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. విశాఖ వాసి అయిన ఝాన్సి లక్ష్మి ఉన్నత విద్యావంతురాలు అన్నారు. విశాఖలో రాజధాని వస్తున్నందున విశాఖ ఎంపి కీలక స్థానంగా మారింది అన్నారు. అలాగే, ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే గా కే కే రాజును కూడా గెలిపించాలని కోరారు.

సింహాచలం దేవస్థానం ధర్మకర్త గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ, ఉన్నత విద్యా వేత్త ఝాన్సి లక్ష్మిని ఎం పి గా గెలిపించాలని కోరారు. జి పీ ఎం సి ఎన్నికల్లో 15 కార్పొరేటర్లు ను గెలిపించిన ఘనత కేకే రాజుకే దక్కుతుంది అన్నారు. గత ఐదేళ్లలో ప్రజల్లోనే వుంది సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు అన్నారు. ఝాన్సి లక్ష్మి, కేకే రాజు విజయం కోసం అందరూ కృషి చేయాలి అని కోరారు. నాలుగు కాపు భవన్ లు అం దుబాటు లోకి వస్తున్నాయి అన్నారు.

కాపు నేత బందారు నారాయణ మూర్తి మాట్లాడుతూ, ఎం పి అభ్యర్థి బొత్స ఝాన్సి లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి కే కే రాజుకే కాపుల సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. వైసీపీ విశాఖ ఎంపి టికెట్ కాపు వ్యక్తికే కేటాయించడం అదృష్టం అన్నారు.

జీవీఎంసి వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, విశాఖ ఎంపిగా ఝాన్సి లక్ష్మిని, ఎమ్మెల్యేగా రాజును గెలిపించాలని కోరారు. కాపు సంక్షేమం కోసం కే కే రాజు ఎంతగానో కృషి చేస్తున్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సేనాపతి అప్పారావు, ఉషశ్రీ, కాపు నేతలు చంద్ర మౌళి, రమణ, సూర్య చంద్ర రావు, మాచర్ల లక్ష్మి, లంకా భాస్కర రావు , సంజీవ్, జనప రెడ్డి సత్యారావు, బొగ్గు శ్రీను, బొత్స సురేష్, రాధా కృష్ణ. అధిక సంఖ్యలో కాపు నేతలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గతంలో ఆగిన ప్రభుత్వ వైద్య శిక్షణ తిరిగి మరింత ఉన్నతంగా మీరు వైద్య పరంగా ఏదిగే విధంగా చర్యలు తీసుకుంటామని టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ సమావేశం గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం ఎ.సి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు సమావేశానికి ముఖ్య అతిథి లుగా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ తనయుడు రుత్విక్ విచ్చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మీ సేవలు మరువలేనివి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా వైద్యం అందలేని సమయంలో మీ సేవలే అక్కడ ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం రాగానే ముందుగా మీ అందరి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. తండ్రి చేసిన పని కొడుకు చేయలేదని కానీ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి మీకు అందించిన సేవలు మరింత మెరుగైన రీతిలో మీకు అందిస్తామని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలన్నీ నాకు తెలుసునని ఈ సమస్యల పరిష్కారానికి కాబోయే మంత్రి రామకృష్ణతో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు. ఎంపీ అభ్యర్థి రమేష్ కుమారుడు రుత్విక్ మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులకు మెరుగైన సేవలందించే విధంగా తన తండ్రి రమేష్ కృషి చేస్తారని అన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అలాగే బిజెపి తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు దేశం, ఏపీ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరువ కావాలన్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంఘ నాయకులు కొణతాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర గౌరవ సలహాదారులు, ఫెడరేషన్ వైద్య సలహాదారులు ఎన్.ఎల్.రావు, జోనల్ ప్రధాన కార్యదర్శి సుగుణేశ్వరి, జిల్లా అధ్యక్షులు ఆదారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఉదరాడ ఈశ్వరరావు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ అంకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు వీరభద్ర రావు, కోశాధికారి రమేష్, అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పేద ముస్లిమ్ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జామియా మసీదు ఆవరణలో పేద ముస్లిమ్ కుటుంబాలకు బుధవారం నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం జరిగింది. కలిగొట్ల స్నేహ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ అధ్యక్షులు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి 20 కుటుంబాలకు నెలకి సరిపడా నిత్యావసర సరుకులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సు పురస్కరించికొని పేద ముస్లిమ్‌లకు కొంతమేర సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తమ పరంగా నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కలిగొట్ల భానోజి రావు, ఫౌండేషన్ సభ్యులు, జామియా మసీదుకు చెందిన పెద్దలు షేక్ అన్వర్, షేక్ సుభాని, తాజుద్దీన్, అబ్దుల్ వారిష్, భాషా తదితరులు పాల్గొన్నారు.

దోమలు నియంత్రణ చర్యలు పక్కాగా అమలుచేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మలేరియా, డెంగ్యూ మొదలగు కీటక జనిత వ్యాదుల నియంత్రణపై జోన్-1 జిల్లాలకు విశాఖపట్నంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి.జగన్ మోహనరావు తన వైద్య బృందంతో బుధవారం హాజరయ్యారు. జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఎం.శాంతి ప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మలేరియా, డెంగ్యూ వ్యాదులు సంక్రమించే విధానం, వాటిని గుర్తించడం, నిర్ధారణ చేయడం, చికిత్స, దోమల వ్యాప్తిని అరికట్టే పద్ధతులు, కీటక సంహారిణి రసాయనాలు వినియోగించే సాంకేతిక పద్ధతుల పై వివరించారన్నారు. దోమల నియంత్రణను పక్కాగా చేపట్టాలంటే వాటి జీవిత చక్రం, అవి వృద్ధి చెందే విధానం ఖచ్చితంగా తెలుసుకోవాలని వాటిని వివరించారు. జ్వర కారక దోమలను గుర్తించడాన్ని అక్కడ శిక్షణలో మైక్రోస్కాప్, టెస్ట్ ట్యూబ్స్ లో చూపించారన్నారు. జ్వర లక్షణాలు ప్రతీ ఒక్కరికీ తెలియాలని, అందువల్ల మలేరియా, డెంగ్యూ త్వరగా నిర్ధారణ చేసి చికిత్స అందించడం ద్వారా జ్వర తీవ్రతను నివారించవచ్చన్నారు.దోమల వ్యాప్తి నియంత్రణకు లార్వా వృద్ధి చెంది ప్రదేశాలను గుర్తించి, తొలగించడం ముఖ్యమని, అందుకు డ్రైడే కార్యక్రమం దోహదపడుతుందని, కాబట్టి ప్రజలందరూ డ్రైడే పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. కీటక సంహారిణి రసాయనాలు, వాటిని మిక్సింగ్ కొరకు అవసరమైన పరిమాణం, కలిపే విధానం, స్ప్రేయింగ్ పంపులు రకాలు, పిచికారీ చేయి విధానం వివరించారన్నారు. రాబోవు సీజన్లో మలేరియా, డెంగ్యూ నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లాలో వచ్చే నెల 15 నుండి మొదటి విడత స్ప్రేయింగ్ 401 గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా నుండి ఆయనతో పాటు ఏఎంఓ సూర్యనారాయణ, విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఉండి టీడీపీ ఎమ్మెల్యే రామరాజు కీలక నిర్ణయం

ప్రస్తుతం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోజకవర్గం హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఉండి అసెంబ్లీ టిక్కెట్ రఘురామ కృష్ణంరాజుకు కేటాయించారనే విషయం రామరాజుకి తెలిసిందని, అప్పటి నుంచీ ఆయన చంద్రబాబుపై తీవ్ర ఆగ్రహం, అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. ఇదే సమయంలో టిక్కెట్ ప్రకటించిన తర్వాత ఇలా హ్యాండ్ ఇవ్వడం ఏమిటంటూ బాబుకు జైకొట్టిన కార్యకర్తలే ఇప్పుడు శాపనార్థాలు పెడుతున్నారని తెలుస్తుంది!

అభ్యర్థుల ఎంపికలో భాగంగా టీడీపీ ఉండి టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెలే రామరాజుకి ఇస్తున్నట్లు ప్రకటించారు చంద్రబాబు. దీంతో మాజీ ఎమ్మెల్యే శివరామరాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన రెబల్‌గా పోటీ చేయబోతున్నారని తెలుస్తోంది! ఈ సమయంలో రామరాజు కూడా ప్రచారంలో బిజ్ అయిపోయారు! ఈ సమయంలో ఆయనకు కూడా టిక్కెట్ లేదని తెలిసిందని అంటున్నారు.

ఉండి టిక్కెట్ విషయంలో రఘురామ కృష్ణంరాజుకి చంద్రబాబు హామీ ఇచ్చారని తెలుస్తోంది! దీంతో ఇప్పటికే కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన రామరాజు కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సూచనల మేరకు తన నెక్స్ట్ స్టెప్ ఉంటుందని మంగళవారం జరిగిన ఆ సమావేశంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో రామరాజు కీలక నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది.

ఇందులో భాగంగా రానున్న ఎన్నికల్లో ఉండి టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగబోతున్నారన్ని తెలుస్తోంది. టీడీపీ టిక్కెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా తాను పోటీ చేయడం కన్ ఫాం అని ఇప్పటికే ఆయన కార్యకర్తలకు, అనుచరులకు హింట్ ఇచ్చారని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేయబోతున్నారని స్పష్టం చేశారని తెలుస్తుంది!

దీంతో, ఉండి టీడీపీ మూడు ముక్కలైందనే కామెంట్లు తెరపైకి వస్తున్నాయి! ఇప్పటికే టీడీపీలో కొంత కేడర్ శివరామరాజు వైపు వెళ్లగా ఇప్పుడు కొంత వర్గం రామరాజు వైపు వెళ్లిపోయే అవకాశం ఉందని. ఇంకా మిగిలిన కేడర్ ఎవరైనా ఉంటే వారంతా రఘురామకృష్ణంరాజుకు టిక్కెట్ ఇచ్చిన అనంతరం ఆయన వెంట నడిచే అవకాశం ఉందని చెబుతున్నారు! దీంతో టీడీపీ కంచుకోటలో ఇలాంటి పరిణామాలు నెలకొనడం ఆ పార్టీని కలవరపెడుతుందని చెబుతున్నారు!

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 21-04-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676